# వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



విలేకరులు కావలెను
http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...
సంప్రదించండి
తెలంగాణ 8099779988
ఆంధ్రప్రదేశ్ 9985337979
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన
- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 సంచిక : 264 శనివారం 13 ఏప్రిల్ 2024 పేజీలు : 8 వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri




# సై అంటే సై!

- సిక్సర్ అంటున్న కాంగ్రెస్.. రామరాజ్యమంటున్న బీజేపీ
- కరువు అస్త్రంతో గులాబీ
- డజన్‌కు పైగా సీట్లను కైవసం చేసుకుంటామని కాంగ్రెస్ అటు బీజేపీ పార్టీలు
- ఓటర్లలో సగం జనాభా ఉన్న మహిళా ఓటర్లపై కాంగ్రెస్ స్పెషల్ ఫోకస్
- కాంగ్రెస్ వల్ల కరువు వచ్చిందని ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్

**హైదరాబాద్**

వచ్చే నెలలో జరగనున్న లోక్ సభ ఎన్నికలకు ఒక్కో పార్టీ ఒక్కో ప్రచార అస్త్రాన్ని ఎంచుకుంటుంది.ఎవరి అస్త్రాలతో వారు సరికొత్త వ్యూహాలను రచిస్తూ ముందుకు వెళుతున్నారు.ఇందిరమ్మ రాజ్యం,రామరాజ్యం వంటి నినాదాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారుతున్నాయి. రాష్ట్రంలోని మొత్తం 17 స్థానాలు ఉండగా.....ఇటు కాంగ్రెస్ అటు బీజేపీ డజన్ కు పైగా సీట్లను కైవసం చేసుకుంటామని బలంగా చెబుతూంటే....ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన గులాబీ పార్టీ మాత్రం గతంలో ఇచ్చిన " సారు.....కారు...పదహారు " వంటి నినాదాలను ఈసారి పక్కన పెట్టిందనే చెప్పాలి. రాష్ట్రంలోని ప్రధాన పార్టీల ఎజెండాలను -మిగతా3లో

# తెలంగాణ పోలీసుల నయా ప్లాన్.. వాట్సాప్‌తో..

- సరిహద్దులపై నిఘాకు.. అంతర్రాష్ట్ర పోలీస్ వాట్సాప్ గ్రూప్!
- ఎన్నికల నేపథ్యంలో సమాచార మార్పిడి
- తెలంగాణలో 145 కంపెనీల కేంద్ర బలగాలతో బందోబస్తు
- నోటిఫికేషన్‌కు ముందే పట్టుబడుతున్న నోట్ల కట్టలు
- సోషల్ మీడియా పోస్టింగ్స్‌పై ప్రత్యేక నిఘా
- తమిళనాడు ఎన్నికలకు తెలంగాణ బలగాలు



**హైదరాబాద్**

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలోకి డబ్బు, మద్యం అక్రమ రవాణా కట్టడికి తెలంగాణ పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. సరిహద్దు జిల్లాల కమిషనర్లు, ఎస్పీలు.. పొరుగు రాష్ట్రాల సరిహద్దు జిల్లా పోలీసు అధికారులు, కేంద్ర బలగాల అధికారులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేశారు. నిరంతరం, సత్వర సమాచార మార్పిడికోసం ప్రత్యేక వాట్సాప్ గ్రూపును ఏర్పాటు చేశారు. పోలీసులతోపాటు రెవెన్యూ, ఇతర విభాగాల అధికారులను ఆ గ్రూపులో చేర్చారు. కాగా.. తెలంగాణలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల బందోబస్తుకు 145 కంపెనీల కేంద్ర బలగాలు రంగంలోకి దిగుతున్నాయి. ఇప్పటికే 60 కంపెనీల కేంద్ర బలగాలు రాష్ట్ర వ్యాప్తంగా బందోబస్తు విధుల్లో పాల్గొంటున్నాయి. దశల వారీగా మిగతా బలగాలు బందోబస్తు విధుల్లోకి వచ్చి, చేరనున్నాయి. ఎన్నికల నాటికి కేంద్ర బలగాలతోపాటు సరిహద్దు రాష్ట్రాల -మిగతా3లో



## అంబేద్కర్ మళ్లీ వచ్చినా రాజ్యాంగాన్ని రద్దు చేయలేరు

- ప్రధాని నరేంద్ర మోదీ
- బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని గౌరవిస్తోందన్న ప్రధాని
- కాంగ్రెస్ దేశ వ్యతిరేక శక్తులకు అండగా నిలుస్తోందని విమర్శ
- కాంగ్రెస్ ఎవరి సూచనల మేరకు పని చేస్తుందో చెప్పాలని నిలదీత

# తప్పు చేస్తే చర్యలు తప్పవు



- ధాన్యం కొనుగోళ్లపై సీఎం కీలక ఆదేశాలు..
- ఉమ్మడి జిల్లాలకు నియమించిన ప్రత్యేక అధికారులు తాగునీటి ఇబ్బందులున్న చోటికి స్వయంగా వెళ్లి పరిశీలించాలి
- సమస్యను పరిష్కరించే చర్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలి
- రైతులను మోసం చేసే మిల్లర్లపై కఠినంగా వ్యవహరించాలి
- వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసే మిల్లర్లు, ట్రేడర్ల ట్రేడ్ లైసెన్స్ రద్దు చేయాలి
- కనీస మద్దతు ధర అమలయ్యేలా చూడాలి
- రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడే పరిష్కరించాలి

**హైదరాబాద్**

రైతులు అమ్ముకునే ధాన్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రైతులను మోసం చేసే మిల్లర్లపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసే మిల్లర్లు, ట్రేడర్ల ట్రేడ్ లైసెన్స్ రద్దు చేయాలన్నారు. కస్టమ్ మిల్లింగ్ నిలిపివేసి బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని ఆదేశించారు. సీఎంతో పాటు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉన్నతాధికారులు ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. అన్ని జిల్లాల్లో కలెక్టర్లు తమ పరిధిలోని మార్కెట్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు -మిగతా3లో

# కవిత సీబీఐ కస్టడీకి కోర్టు అనుమతి

- కవిత విచారణకు సహకరించడం లేదు: సీబీఐ
- లిక్కర్ కేసులో కవిత వాస్తవాలు దాచారు. స్పెషల్ జడ్జి ముందు కవితని ప్రవేశపెట్టిన సీబీఐ
- అయిదు రోజుల కస్టడీ కోరిన సీబీఐ
- మూడు రోజుల కస్టడీకి రౌస్ అవెన్యూ కోర్టు అనుమతి
- కవిత రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు



**న్యూఢిల్లీ**

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను సీబీఐ కస్టడీకి ఇవ్వడానికి కోర్టు అనుమతించింది. మూడు రోజుల కస్టడీకి రౌస్ అవెన్యూ కోర్టు అనుమతించింది. దీంతో కవితను సీబీఐ హెడ్ క్వాటర్స్‌కు తరలించనున్నారు. ఈ నెల 15 వరకు ఆమెను దర్యాప్తు సంస్థ? విచారించనుంది. మరోవైపు కవితకు రౌస్ అవెన్యూ కోర్టులో చుక్కెదురైంది. సీబీఐ ప్రశ్నించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌తోపాటు, అరెస్ట్ సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను కోర్టు తోసిపుచ్చింది. కాగా -మిగతా3లో



## పశ్చిమ బెంగాల్‌లో శాంతి నెలకొంటే బీజేపీ సహించదు

- బెంగాల్ టెర్రరిస్టులకు అడ్డాగా మారిందన్న బీజేపీ.. ఘాటుగా స్పందించిన దీదీ
- 'బీజేపీకి ఒక ప్రాపగాండా స్పెషలిస్ట్ ఉన్నాడు
- బెంగళూరులో రామేశ్వరం కేఫ్ పేలుడు జరిగింది
- ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, బిహార్ సురక్షిత రాష్ట్రాల అని బీజేపీ

# తెలంగాణలో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

- కాంగ్రెస్‌పై ప్రజలకు కోపం వచ్చింది..
- అలా చేశారంటే మాత్రం ఇక అంతే..
- "మనం పదేళ్లు పాలించినం...
- వాళ్ళు వచ్చి నాలుగు నెలలు కాలేదు.. ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగింది"
- వంద రోజుల్లో ఆరు గ్యారంటీలని గంభీర ఉపన్యాసాలు ఇచ్చారు
- ఇప్పుడు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు
- కాంగ్రెస్ మీద కోపంతో బీజేపీకి ఓటేస్తే పెనం నుంచి పొయ్యిలో పడ్డట్టు అవుతుంది



**సిద్దిపేట**

తెలంగాణలో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని ఎమ్మెల్యే హరీష్‌రావు ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం కొండ భూదేవి గార్డెన్‌లో మెదక్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సిద్దిపేట పట్టణ కార్యకర్తల సమావేశంలో హరీష్ పాల్గొని ప్రసంగించారు. "మనం పదేళ్లు పాలించినం... వాళ్ళు వచ్చి నాలుగు నెలలు కాలేదు.. ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగింది" అని అన్నారు. సిద్దిపేటలో సగం కట్టిన వెటర్నరీ కాలేజీని రద్దు చేసి కొడంగల్‌కు రేవంత్ రెడ్డి తరలించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలని గంభీర ఉపన్యాసాలు ఇచ్చారని.. ఇప్పుడు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి దగ్గర సరుకు లేదని.. పని లేదని ఎద్దేవా చేశారు. ప్రజలకు కాంగ్రెస్ మీద కోపం వచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ మీద కోపంతో బీజేపీకి ఓటేస్తే పెనం నుంచి పొయ్యిలో పడ్డట్టు అవుతుందన్నారు. -మిగతా3లో

# పశ్చిమ బెంగాల్‌లో శాంతి నెలకొంటే బీజేపీ సహించదు

**కోల్‌కత్తా:** పశ్చిమ బెంగాల్‌లో శాంతి నెలకొంటే బీజేపీ సహించదని సీఎం మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు చేశారు. రామేశ్వరం బ్లాస్ట్ నిందితులను ఎన్ఐఏ కోల్‌కతాలో అదుపులోకి తీసుకున్న తరువాత బీజేపీ నేతలు బెంగాల్ సురక్షిత ప్రాంతం కాదని ఆరోపించారు. రాష్ట్రం ఉగ్రవాదులకు స్వర్గధామంగా నిలిచిందని బీజేపీ శాసనసభా పక్ష నేత సువేందు అధికారి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ వ్యాఖ్యలపై దీదీ ఘాటుగా స్పందించారు. కూచ్‌బెహార్‌లో శుక్రవారం జరిగిన లోక్‌సభ ఎన్నికల ప్రచార ర్యాలీలో మమత మాట్లాడారు. ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, బిహార్ సురక్షిత రాష్ట్రాల అని బీజేపీని ఆమె ప్రశ్నించారు. దీదీ మాట్లాడుతూ.. 'బీజేపీకి ఒక ప్రొపగాండా స్పెషలిస్ట్ ఉన్నాడు. బెంగళూరులో రామేశ్వరం కేఫ్ పేలుడు జరిగింది. నిందితులు కర్ణాటకకు చెందిన వారు. వారు పారిపోయి వచ్చి బెంగాల్‌లో దాక్కున్నారు. అయినా వారిని మా ప్రభుత్వం కేవలం రెండు గంటల్లోనే పట్టుకుంది'అని మమత తెలిపారు. రామేశ్వరం కేఫ్ పేలుడు నిందితులను ఎన్ఐఏ బెంగాల్‌లో శుక్రవారం అరెస్టు చేసింది.



### నిందితులను పట్టుకున్నారిలా..

రామేశ్వరం పేలుడు సూత్రధారి అబ్దుల్ మతీన్ తహాతో పాటు ఈ బాంబు అమర్చిన ముసావీర్ హుస్సేన్‌ను కొల్‌కత్తాలో అరెస్ట్ చేశారు. ఈ మేరకు ఎన్ఐఏ అధికారులు శుక్రవారం వెల్లడించారు. బెంగళూరులో ఐసిస్‌కు సంబంధించిన కేసులో అబ్దుల్ మతీన్ తాహా ప్రమేయం ఉందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. 2020 టెర్రరిజం కేసులో వీరిద్దరి ప్రమేయం ఉందన్నారు. వీరిద్దరు నకిలీ ధృవపత్రాలు సృష్టించుకొన్నారని.. మహ్మద్ జునెద్ సయ్యదు పేరు షాజిద్‌గాను, అలాగే తాహా హిందువు విఘ్నేష్ పేరుతో ఆధార్ కార్డు రూపొందించుకున్నారని వివరించారు. ఈ పేలుడుకు పాల్పడిన ఈ ఇద్దరు వ్యక్తులు ఆచూకి తెలిపితే ఒక్కొక్కరికి రూ.10 లక్షలు ఇస్తామని.. అందుకు సంబంధిన నిందితుల ఫోటోలను విడుదల చేసి.. ఎన్ఐఏ రివార్డు ప్రకటించిన విషయం తెలిసిందే.

అయతే ఈ పేలుడులో ప్రధాన నిందితుడుకి సహకరించారనే విచారణలో తేలడంతో... చిక్‌మంగళుర్‌కు చెందిన ముజామిల్ షరీఫ్‌ను గత నెలలో అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అయితే ఈ పేలుళ్లలో నిందితులను అరెస్ట్ చేయడానికి కేంద్ర ఇంటెలిజెన్స్ ఏజెన్సీలతోపాటు పశ్చిమ బెంగాల్, తెలంగాణ, కర్ణాటక, కేరళ పోలీసుల సహకారాన్ని తీసుకున్నట్లు ఎన్ఐఏ అధికారులు వెల్లడించారు. ఈ ఏడాది, మార్చి 1వ తేదీ బెంగళూరులోని బ్రూక్ ఫీల్డ్ ప్రాంతంలో రామేశ్వరం కేఫ్‌లో బాంబు పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 10 మంది వ్యక్తులు గాయపడ్డారు. ఈ పేలుళ్లపై ఎన్ఐఏ విచారణ చేపట్టింది. అందులోభాగంగా సదరు కేఫ్‌లో ఏర్పాటు చేసిన సీసీ ఫుటేజ్‌లను పరిశీలించింది.ఒక వ్యక్తి బ్యాగ్‌తో కేఫ్‌కు రావడం.. అతడు టిఫిన్‌కు ఆర్డర్ ఇవ్వడం.. ఆ తర్వాత అతడు ఆ టిఫిన్ తినకుండానే అక్కడి నుంచి వెళ్లిపోవడం.. అలా అతడు వెళ్లిన కొన్ని నిమిషాలకే కేఫ్‌లో పేలుడు సంభవించినట్లు సీసీ ఫుటేజ్‌లో రికార్డ్ అయింది. ఇక ఈ పేలుడు సంభవించిన తర్వాత.. కేఫ్‌కు వచ్చిన వ్యక్తి పలుమార్లు తన దుస్తులు మార్చినట్లు ఎన్ఐఏ అదికారులు పేర్కొన్నారు.

# మిగిలింది 3 రోజులే.. ఇదే లాస్ట్ ఛాన్స్!

న్యూఢిల్లీ: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ ఓటు వినియోగించుకునేలా ఎన్నికల సంఘం చర్యలు చేపడుతోంది. ఇప్పటివరకు ఓటు లేని అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తోంది. ఓటరు నమోదు చేసుకునేందుకు ఏప్రిల్ 15 చివరి గడువుగా నిర్ణయించింది. అర్హులు ఓటు హక్కు నమోదు చేసుకునేందుకు మరో మూడు రోజులే అవకాశం ఉంది. సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేయడానికి, కొత్తగా ఓటును పొందడానికి ఇదే చివరి అవకాశం.

అప్లయ్ చేసుకోండిలా..

నెల 1వ తేదీ నాటికి 18 ఏళ్ల నిండిన యువతీయువకులు(2006 మార్చి 31వ తేదీలోపు జన్మించిన వారు) ఫారం%--%6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచిస్తోంది. ఇందుకు ఆధార్‌కార్డు, పుట్టిన తేదీ ధ్రువీకరించేలా ఎస్సెస్సీ మార్కుల మెమో జత చేయాలని అధికారులు చెబుతున్నారు. దరఖాస్తులను నేరుగా ఆయా బీఎల్వోలు (బూత్ లెవల్ అధికారులు) లేదా సంబంధిత తహసీల్దార్ కార్యాలయాల్లో అందజేయాలని సూచిస్తున్నారు. ఓటర్స్ హెల్ప్‌లైన్, ఎన్‌వీఎస్‌వీ పోర్టల్‌లో ఆన్‌లైన్ ద్వారా కూడా ఓటు కోసం దరఖాస్తు చేసుకునే అవకాశముంది. అయితే ప్రజలు దరఖాస్తు చేసుకునే సమయంలో అప్లికేషన్ రిజెక్ట్ కాకుండా నిర్ణీత ప్రూఫ్‌లు తప్పక జతచేయాల్సి ఉంటుంది నిర్ణీత గడువులోపు అందిన దరఖాస్తులను అధికారులు పరిశీలిస్తారు. నిబంధనల ప్రకారం ఉంటే వారిని ఓటర్లుగా గుర్తిస్తారు. ఈ నెల 25వ తేదీన ప్రకటించే ఓటరు అనుబంధ జాబితాలో వారి పేర్లు చేర్చుతారు. ఈ జాబితాలో పేర్లు కలిగిన కొత్త ఓటర్లతో పాటు సాధారణ ఓటర్లు మే 13వ తేదీన జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వినియోగించుకోవచ్చని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే ఓటరు జాబితాలో పేరుండి నివాసం వారి ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతానికి మార్చుకోవడానికి, కుటుంబ సభ్యులందరివీ ఒకే పోలింగ్ కేంద్రంలో లేకపోతే మార్చు చేసుకోవడానికి కూడా అవకాశం ఉంది. ఇలాంటి వారందరూ ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.



# బీజేపీ 'సురక్షిత స్వర్గధామం' వ్యాఖ్యలపై దీదీ, పోలీస్ శాఖ ఆగ్రహం

కోల్‌కతా : రామేశ్వరం కెఫే బాంబు పేలుడు అంశం ఇప్పుడు పొలిటికల్ టర్న్ తీసుకుంది. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో వెస్ట్ బెంగాల్ అధికార పార్టీ తృణముల్ కాంగ్రెస్, బీజేపీల మధ్య మాటల యుద్ధం మొదలైంది. ఈ తరుణంలో బీజేపీ చేసిన వ్యాఖ్యలపై పశ్చిమ బెంగాల్ పోలీసులు తీవ్రంగా ఖండించారు.

వెస్ట్‌బెంగాల్‌లోని

రామేశ్వరం కెఫే బాండు పేలుడు కేసులో ఇద్దరు ప్రధాన నిందితులు ముస్సావిర్ హుస్సెన్ షాజిబ్, సూత్రధారి అబ్దుల్ మతీన్ తాహాను వెస్ట్ బెంగాల్‌లో ఎన్ఐఏ అదుపులోకి తీసుకుంది.

సురక్షిత స్వర్గధామంగా

అయితే, వెస్ట్ బెంగాల్‌లో బాంబు బ్లాస్ట్ నిందితుల్ని అదుపులోకి తీసుకోవడంపై బీజేపీ.. అధికార పార్టీ టీఎంసీఎంపై ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. బీజేపీ ఐటీ సెల్ కన్వీనర్ అమిత్ మాల్వియా .."రామేశ్వరం కెఫే పేలుడులో ఇద్దరు ప్రధాన నిందితులు, బాంబర్ ముస్సావిర్ హుస్సేన్ షాజిబ్, సహచరుడు అబ్దుల్ మతీన్ అహ్మద్ తాహాను కోల్‌కతాలో ఎన్ఐఏ అదుపులోకి తీసుకుంది. వీరిద్దరూ కర్ణాటకలోని శివమొగ్గలోని ఐఎస్ఐఎస్ సెల్‌కి చెందిన వారు. దురదృష్టవశాత్తూ మమతా బెనర్జీ హయాంలో పశ్చిమ బెంగాల్ ఉగ్రవాదులకు సురక్షిత స్వర్గధామంగా మారింది"



అంటూ ట్వీట్ చేశారు.

బీజేపీ పాలిత రాష్ట్రాల సంగతేంటి

అమిత్ మాల్వియా వ్యాఖ్యలపై పశ్చిమ బెంగాల్ కూచ్‌బెహార్ దిన్‌హటాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో సీఎం మమతా బెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. పరోక్షంగా బీజేపీని టార్గెట్ చేస్తూ.. రామేశ్వరం కేఫె బ్లాస్ట్ కేసులో అరెస్టయిన నిందితులు తమ రాష్ట్రం వారని కాదని, ఇక?్కడ తలదాచుకున్నారని సూచించారు. అయినప్పటికీ ఇక్కడ అండర్ గ్రౌండ్‌లోకి వెళ్లిన ఇద్దరు నిందితుల్ని రెండుగంటల్లోనే అరెస్ట్ చేశారని స్పష్టం చేశారు. పశ్చిమ బెంగాల్‌లో శాంతి నెలకొంటే బీజేపీ సహించదు అంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన దీదీ బీజేపీ పాలిత రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, బీహార్‌లు ఏమైనా సురక్షితంగా ఉన్నాయా అని ప్రశ్నించారు.

### పోలీసుల పనితీరు అమోఘం

ఈ సందర్భంగా టీఎంసీ సీనియర్ నేత కునాల్ ఘోష్ బీజేపీ వ్యాఖ్యల్ని ఖండించారు. బాంబు బ్లాస్ట్ కేసు నిందితుల్ని నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ రాష్ట్ర పోలీసుల సహకారం వల్లే సాధ్యమైందని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. అదే విషయం మీడియాలో వచ్చిందంటూ పునరుద్ఘాటించారు. పశ్చిమ బెంగాల్ పోలీసులు 'దేశ వ్యతిరేక శక్తులను అణచివేయడంలో దృఢంగా ఉన్నారు' ఇతర దర్యాప్తు ఏజెన్సీలకు సహకరించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని కొనియాడారు.

పశ్చిమ బెంగాల్ పోలీసులు ఏమన్నారంటే

మరోవైపు అమిత్ మాల్వియా వ్యాఖ్యలపై పశ్చిమ బెంగాల్ పోలీస్ విభాగం స్పందించింది. ఇద్దరు నిందితులను పట్టుకునేందుకు పశ్చిమ బెంగాల్ పోలీసులు, కేంద్ర ఇంటెలిజెన్స్ ఏజెన్సీలతో కలిసి జాయింట్ ఆపరేషన్ నిర్వహించారని, ఆ తర్వాత నిందితుల?్ని అరెస్ట్ చేసినట్లు పోలీసులు మరో ట్వీట్‌లో తెలిపారు. పశ్చిమ బెంగాల్ ఎప్పుడూ ఉగ్రవాదులకు సురక్షితమైన స్వర్గధామం కాదు. రాష్ట్ర పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉంటారు అని పోలీసులు ఎక్స్ వేదికగా చేసిన ట్వీట్‌లో పేర్కొన్నారు.

# ఢిల్లీలో రాష్ట్రపతి పాలన!

**ఢిల్లీ:** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో సీఎం కేజ్రీవాల్ అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆప్ నేతలు ప్రతీరోజు కేంద్రంలోని బీజేపీ, దర్యాప్తు సంస్థలతో తీవ్ర విమర్శలు చేస్తూనే ఉన్నారు. తాజాగా ఆప్ మంత్రి అతిశి సంచలన కామెంట్స్ చేశారు. కాగా, మంత్రి అతిశి శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ఢిల్లీలో ఆప్ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు రంగం సిద్ధమైంది. ఇందు కోసం కుట్రలు జరుగుతున్నాయి. ఎలాంటి ఆధారాలు లేకుండా కేజ్రీవాల్‌ను తప్పుడు కేసులో అరెస్టు చేశారు. గతంలోని అనుభవాలు ఈ విషయాన్ని వెల్లడిస్తున్నాయి. పలు విభాగాల్లో ఖాళీలు ఉన్నప్పటికీ.. అధికారులను కేటాయించడం లేదు. ఎన్నికల తేదీలు ప్రకటించిన నాటి నుంచి అధికారులు సమావేశాలకు హాజరుకావడం మానేశారు. ఈ కుట్రలో భాగంగానే సీఎం వ్యక్తిగత కార్యదర్శి(పీఎస్)ని పదవి నుంచి తొలగించారు. రానున్న రోజుల్లో దేశ రాజధానిలో రాష్ట్రపతి పాలన విధించేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. దీంతో, మంత్రి అతిశి ?వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. అతిశి వ్యాఖ్యలకు బీజేపీ నేతలు కౌంటరిచ్చారు. ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు ప్రతిరోజు కొన్ని అందమైన కథల్ని వండి వార్చుతున్నారని కాషాయ పార్టీ నేతలు ఎద్దేవా చేసింది. ఇక, ఆప్ సర్కార్‌పై అవినీతి ఆరోపణలు చేస్తూ ఒక మంత్రి రాజీనామా చేయగా.. సీఎం పీఎస్ వైభవ్ కుమార్‌ను విధుల నుంచి తొలగించారు. అతడి నియామక ప్రక్రియలో నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు ఢిల్లీ ప్రభుత్వ విజిలెన్స్ విభాగం ప్రకటించింది. కాగా, ఎన్నికల నేపథ్యంలో ఆప్ సర్కార్‌కు దెబ్బమీద దెబ్బ తగులుతోంది.



## అంబేడ్కర్ మళ్లీ వచ్చినా రాజ్యాంగాన్ని రద్దు చేయలేరు



తమ ప్రభుత్వానికి రాజ్యాంగమే సర్వస్వమని... ఇప్పుడు బాబాసాహెబ్ అంబేడ్కర్ స్వయంగా వచ్చినా రాజ్యాంగాన్ని రద్దు చేయలేరని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. రాజస్థాన్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మోదీ మాట్లాడుతూ... తమ ప్రభుత్వం రాజ్యాంగాన్ని గౌరవిస్తోందన్నారు. కాంగ్రెస్ దేశ వ్యతిరేక శక్తులకు అండగా నిలుస్తోందని విమర్శించారు. దేశాన్ని బలహీనపరిచేందుకు విపక్ష ఇండియా కూటమి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఎమర్జెన్సీ విధించడం ద్వారా అంబేడ్కర్ రాసిన రాజ్యాంగాన్ని నాశనం చేసే ప్రయత్నం చేసిన పార్టీ కాంగ్రెస్ అని ధ్వజమెత్తారు. అలాంటి పార్టీ ఇప్పుడు తమపై ఆరోపణలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విపక్షాలు అణునిరాయుధీకరణ గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. పొరుగున అణ్వాయుధాలు కలిగిన దేశాలు ఉండగా వీటి నిర్మూలన గురించి మాట్లాడుతారా? అని నిలదీశారు. ఎవరి సూచనల మేరకు... ఎవరి ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పని చేస్తుందో చెప్పాలన్నారు.

### జమ్మూ కాశ్మీర్‌పై ప్రధాని మోదీ కీలక ప్రకటన

జమ్మూకాశ్మీర్‌కు త్వరలో రాష్ట్ర హోదా వస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ హామీ ఇచ్చారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగే సమయం దూరంలో లేదన్నారు. జమ్మూకాశ్మీర్ ఉదంపూర్‌లో శుక్రవారం(ఏప్రిల్12) లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో ప్రధాని పాల్గొన్నారు. 'మోదీ చాలా దూరం ఆలోచిస్తాడు. ఈ పదేళ్లలో జరిగింది ట్రైలర్? మాత్రమే. జమ్మూకాశ్మీర్‌లో అద్భుతమైన సినిమా ముందు ముందు చూపించే పనిలో నేను బిజీ అవ్వాల్సి ఉంది. మీ కలలు మీరు త్వరలో మీ ఎమ్మెల్యేలతో, మంత్రులతో చెప్పుకుని నెరవేర్చుకునే రోజు దగ్గర్లోనే ఉంది'అని ప్రధాని అన్నారు.

## 2018లో రాహుల్ గాంధీపై పరువు నష్టం కేసు..

## విచారణ వాయిదా



**లక్నో :** 2018 అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ.. కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఆ వ్యాఖ్యలపై నమోదైన పరువు నష్టం దావా కేసు విచారణ ఏప్రిల్ 22కి వాయిదా పడింది. ప్రత్యక కోర్టు న్యాయమూర్తి సెలువులో ఉన్న కారణంగా కేసు వాయిదా పడినట్లు తెలుస్తోంది. రాహుల్ గాంధీ.. హోంమంత్రి అమిత్ షాపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రం సుల్తాన్ పూర్ జిల్లాకు చెందిన బీజేపీ నేత విజయ్ మిశ్రా సుల్తాన్ పూర్ ప్రత్యేక కోర్టును ఆశ్రయించారు. మిశ్రా తరపు న్యాయవాది సంతోష్ పాండే మాట్లాడుతూ.. పరువు నష్టం దావా కేసులో రాహుల్ గాంధీపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేయాలని కోరుతూ కోర్టుకు దరఖాస్తు చేశామన్నారు. కానీ న్యాయమూర్తి సెలవులో ఉన్నందున విచారణ జరగలేదని, ఏప్రిల్ 22కి వాయిదా వేసినట్లు తెలిపారు. 2018 మే నెలలో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బెంగళూరులో నిర్వహించిన జరిగిన విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీ.. అమిత్ షాపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. బీజేపీ నిజాయితీ, స్వచ్ఛమైన రాజకీయాలను విశ్వసిస్తుందని చెబుతున్నప్పటికీ, హత్య కేసులో నిందితుడుగా ఉన్న వ్యక్తి పార్టీ అధ్యక్షుడుగా ఉన్నారని అన్నారు. అమిత్ షాపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినందుకు ఆగస్టు 4, 2018న రాహుల్ గాంధీపై కేసు నమోదైంది. అప్పటి నుంచి కేసు విచారణ కొనసాగుతుంది కాగా, ఈ కేసులో గతేడాది డిసెంబర్‌లో రాహుల్ గాంధీపై కోర్టు వారెంట్ జారీ చేసింది. తదనంతరం, రాహుల్ గాంధీ ఫిబ్రవరి 20న అమేథీలో భారత్ జోడో న్యాయ్ యాత్రను నిలిపివేసి, కోర్టు నుంచి బెయిల్ పొందారు.


## ఇరాన్, ఇజ్రాయెల్ దేశాలకు వెళ్లవద్దు



ప్రస్తుత యుద్ధ వాతావరణ పరిస్థితి దృష్ట్యా తదుపరి ఆదేశాలు జారీ చేసేవరకు ఇరాన్, ఇజ్రాయెల్ దేశాలకు వెళ్లవద్దని భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ శుక్రవారం భారతీయులకు సూచించింది. రెండు దేశాల్లో ఉన్న భారతీయులు కూడా జాగ్రత్తలు పాటించాలని పేర్కొంది. అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని సూచన చేసింది. ప్రస్తుతం ఇరాన్ లేదా ఇజ్రాయెల్ దేశాలలో నివసిస్తున్న వారు ఆయా దేశాల్లోని భారత రాయబార కార్యాలయాలను సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సూచించింది.

## ప్రచారం చేస్తా..బెయిల్ ఇవ్వండి

## లిక్కర్ కేసులో కోర్టును కోరిన మనీష్ సిసోడియా



**న్యూఢిల్లీ:** లిక్కర్ పాలసీ కేసులో ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా మధ్యంతర బెయిల్ పిటిషన్‌ను కోర్టు శుక్రవారం(ఏప్రిల్ 12) విచారించింది. ఈ నెల 20లోపు సిసోడియా బెయిల్? పిటిషన్‌పై స్పందన తెలియజేయాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ), సీబీఐలకు ఢిల్లీలోని రౌస్ ఎవెన్యూ కోర్టు నోటీసులు జారీ చేసింది. లోక్‌సభ ఎన్నికలు సమీపించినదున ఆమ్‌ఆద్మీపార్టీ తరపున ప్రచారం కోసం తనకు మధ్యంత బెయిల్ ఇవ్వాలని కోర్టును సిసోడియా కోరారు. ఈ నెల 20వ తేదీన కోర్టు సిసోడియా మధ్యంతర బెయిల్‌పై విచారణ జరిపే అవకాశం ఉంది. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో గతేడాది ఫిబ్రవరి 26న సీబీఐ మనీష్ సిసోడియాను అరెస్టు చేసింది. అనంతరం ఈడీ కూడా సిసోడియాను ఇదే కేసులో అరెస్టు చేయడం గమనార్హం. అరెస్టు అనంతరం ఢిల్లీ డిప్యూటీ సీఎం పదవికి సిసోడియా రాజీనామా చేశారు. ఇదే కేసులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఇటీవల అరెస్టయిన విషయం తెలిసిందే.

# తెలంగాణ పోలీసుల నయా ప్లాన్.. వాట్సాప్‌తో..

-మొదటి పేజి తరువాయి

నుంచి పోలీసు సిబ్బందిని బందోబస్తు విధుల్లో భాగస్వామ్యం చేయనున్నారు. మార్చి 16న లోక్‌సభ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి నిర్వహిస్తున్న తనిఖీల్లో ఇప్పటి వరకు సుమారు రూ.50 కోట్లు విలువైన నగదు, మద్యం, బంగారం, వెండి, ఇతర విలువైన సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గత లోక్‌సభ ఎన్నికల సమయంలో జరిపిన తనిఖీల్లో మొత్తం రూ. 45 కోట్లు విలువైన నగదు, మద్యం, బంగారం, వెండి, ఇతర విలువైన వస్తువులు పట్టుబడగా.. ఈ సారి ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే.. రూ.50 కోట్ల సొత్తు పట్టుబడటం గమనార్హం..! నోటిఫికేషన్ వెలువడ్డ తర్వాత నగదు ప్రవాహం మరింత ఎక్కువగా ఉంటుందనే అంచనాల నేపథ్యంలో




రాష్ట్రంతోపాటు, రాష్ట్ర సరిహద్దుల్లో తనిఖీలను ముమ్మరం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 466 ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, రాష్ట్ర సరిహద్దుల్లో 85 చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి నిరంతర నిఘా కొనసాగిస్తున్నారు. నోటిఫికేషన్ వెలువడ్డ తర్వాత ఫ్లయింగ్ స్క్వాడ్, చెక్‌పోస్టుల సంఖ్య మరింతగా పెంచనున్నట్లు అధికారులు తెలిపారు. చెక్‌పోస్టుల వద్ద సిబ్బంది తనిఖీల తీరు, పట్టుబడుతున్న నగదు ఇతరాత్ర వాటిని ఉన్నతాధికారులు పర్యవేక్షించేందుకు వీలుగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వాటిని కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేశారు. మరోవైపు ఎన్నికల ప్రచారంలో సోషల్ మీడియా కీలకంగా మారింది. ఈ నేపథ్యంలో సోషల్ మీడియా పోస్టింగ్స్‌పై పోలీసులు నిఘా పెట్టారు. కాగా, ఈ నెల 19న తమిళనాడులో జరగనున్న లోక్‌సభ ఎన్నికల బందోబస్తుకు తెలంగాణ నుంచి 2 వేల మంది పోలీసులను తరలిస్తున్నారు.

# కవిత సీబీఐ కస్టడీకి కోర్టు అనుమతి

-మొదటి పేజి తరువాయి

సీబీఐ అరెస్టును వ్యతిరేకిస్తూ కవిత పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. తనను కస్టడీకి ఇవ్వొద్దని, ఇప్పటికే సిబిఐ తనను ప్రశ్నించిందని, అడిగిన ప్రశ్నలనే మళ్లీ మళ్లీ సీబీఐ అడుగుతోందని కవిత తెలిపారు. సీబీఐది వృథా ప్రయాస అని, చెప్పడానికి ఏమీ లేదని, సీబీఐ తప్పుడు మార్గంలో వెళ్తోందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. అంతకు ముందు తీహార్ జైలు నుంచి రౌస్ ఎవెన్యూ స్పెషల్ కోర్టుకు కవిత చేరుకున్నారు. జడ్జి ముందు కవితను సీబీఐ ప్రవేశపెట్టింది. ఐదు రోజుల కస్టడీ సీబీఐ కోరింది. కవితను విచారించి మరిన్ని వివరాలు తెలుసుకోవాలని కోర్టుకు సీబీఐ తెలిపింది. కవిత సీబీఐ కస్టడీపై తీర్పును రౌస్ అవెన్యూ కోర్టు న్యాయమూర్తి రిజర్వ్ చేశారు. అరెస్టు, రిమాండ్ పై వాదనలను మధ్యాహ్నం 2 గంటల తర్వాత వింటామని జడ్జి తెలిపారు. దీంతో కవితని కోర్టు రూం నుంచి తీసుకెళ్లారు అధికారులు.

### సీబీఐ వాదనలు

లిక్కర్ పాలసీ కేసులో కుట్రదారుల్లో కవితది కీలక పాత్ర. సౌత్ గ్రూప్‌కు చెందిన ఒక మద్యం వ్యాపారి కేజ్రీవాల్‌ను కలుసుకుని ఢిల్లీలో వ్యాపారం చేసేందుకు మద్దతు కోరారు. కేజ్రీవాల్ తన మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. విజయ్ నాయర్‌కు కోట్లు చెల్లించినట్లు నిందితుడు (అభిషేక్ బోయిన్‌పల్లి) తనకు తెలియజేసినట్లు అప్రూవర్ దినేష్ అరోరా తన వాంగ్మూలంలో ధ్రువీకరించారు. ఈ కేసులో నిందితుల స్టేట్‌మెంట్‌లు, వాట్సాప్ చాట్‌లు సేకరించాం. బుచ్చి బాబు, స్టేట్మెంట్ లో కవిత ఇండో స్పిరిట్స్‌లో హోల్‌సేల్ భాగస్వామి. కంపెనీ ఎన్‌ఓసీ పొందడంలో రాఘవ్ మాగుంటకు సహకరించేందుకు కవిత ప్రయత్నించినట్లు కూడా చాట్స్ వెల్లడించాయి. ఢిల్లీలోని తాజ్ హోటల్‌లో బుచ్చిబాబు, బోయిన్‌పల్లి తదితరులు హాజరైన సమావేశంలో శరత్‌రెడ్డి కూడా ఉన్నారు. పెర్నోడ్ రిచర్డ్ కంపెనీ హోల్‌సేలర్‌గా ఇండో స్పిరిట్స్‌ను నియమించాలని నిర్ణయించారు. 2021 మార్చి, మే నెలల్లో ఎక్సైజ్ పాలసీని రూపొందిస్తున్న సమయంలో అరుణ్ పిళ్లై, బుచ్చిబాబు, బోయిన్‌పల్లి ఢిల్లీలో మకాం వేసి విజయ్ నాయర్ ద్వారా చక్రం తిప్పారు

ఢిల్లీలో మద్యం వ్యాపారం చేద్దామని శరత్ చంద్రారెడ్డి, మాగుంటకు కవిత హామీ ఇచ్చారు. ఈ కేసులో కవిత కీలక కుట్రదారుల్లో ఒకరని వాంగ్మూలాల ద్వారా రుజువయింది . వివిధ కారణాలను చూపుతూ ఆమె విచారణకు సహకరించలేదు. నవంబర్-డిసెంబర్ 2021 లో ముందుగా నిర్ణయించిన ప్రకారం ఢిల్లీ లో ప్రతి జోన్ కు ఐదు కోట్ల చొప్పున 25 కోట్లు చెల్లించాలని కవిత శరత్ చంద్రారెడ్డిని కోరింది. శరత్ చంద్రారెడ్డి తొలుత ఈ వ్యాపారంలో అయిష్టత ప్రదర్శించాడు. అయితే తెలంగాణలో ఆయన వ్యాపారాన్ని దెబ్బతీస్తానని కవిత బెదిరించింది. సీబీఐ విచారణలో, తన పాత్రకు సంబంధించి సంతృప్తికరమైన సమాధానాలు ఇవ్వలేదు.

సీబీఐ స్వాధీనం చేసుకున్న పత్రాలకు విరుద్ధంగా ఆమె సమాధానాలు ఉన్నాయి. తనకు తెలిసిన వాస్తవాలను ఆమె దాచిపెడుతోంది. గతంలో కూడా ఆమె నోటీసులు ఇచ్చినా విచారణకు హాజరు కాలేదు. మద్యం పాలసీకి సంబంధించిన



పెద్ద కుట్రను వెలికితీసేందుకు కవితను ఆధారాలతో విచారణ చేయాలి. ఈ కేసులో ఆమె ప్రధాన కింగ్‌పిన్, కుట్రదారు. కవితను సీబిఐకి ఐదు రోజుల కస్టడీ అనుమతించాలి. కవిత అరెస్ట్ విషయంలో ప్రాథమిక హక్కుల ఉల్లంఘన ఎక్కడ జరగలేదు. కవిత భర్తకు ముందుగా సమాచారం ఇచ్చిన తర్వాత మాత్రమే అరెస్ట్ చేసాం. కవిత అరెస్ట్ గురించి ముందస్తు సమాచారం ఇచ్చేందుకు, ఆమెనే మాకు రెండు ఫోన్ నంబర్లు ఇచ్చారు.

### కవిత తరపు న్యాయవాది విక్రమ్ చౌదరి వాదనలు

నా వాదనలు వినిపించేందుకు నాకు ఎలాంటి అవకాశం ఇవ్వలేదు. నోటీసులు ఇవ్వలేదు. నాకు సీబీఐ ముందస్తు కాపీ ఇవ్వలేదు. ఇది నా రాజ్యాంగ హక్కును ప్రభావితం చేస్తుంది. సీబీఐ అరెస్ట్ విషయంలో న్యాయంగా, చట్టంలోని పవిత్రమైన నిబంధనల ఉల్లంఘన జరిగింది. సెక్షన్ 41 సీఆర్‌పీసి ప్రకారం సిబిఐ అరెస్టు చేయడానికి వీలు కల్పిస్తుంది, అయితే జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నప్పుడు, కోర్టు అనుమతి లేకుండా అరెస్టు చేసే ప్రశ్నే లేదు. జ్యూడిషియల్ కస్టడీలో ఉన్నప్పుడు కోర్టు అనుమతి లేకుండా అరెస్ట్ చేయడం కుదరదు. కవిత విషయంలో సీబీఐ ఈ నిబంధన ఫాలో కాలేదు. కవిత తరపు న్యాయవాది - రాజ్యాంగంలోని ఆర్టికల్ 20 (1) ప్రకారం ఎవరినైనా అదుపులోకి తీసుకుని విచారించే ముందు, వారి వాదన కూడా వినాలని ఉంది నిన్న తీహార్ జైల్లో ఉన్న కవిత అరెస్టు చేస్తున్నట్లు సీబీఐ ప్రకటించింది. సీబీఐ అరెస్ట్‌ను సవాలు చేస్తూ కోర్టులో కవిత పిటిషన్ వేశారు. ఎటువంటి నోటీసులు, సమాచారం ఇవ్వకుండా సీబిఐ అరెస్ట్ చేసిందని కవిత తరపు న్యాయవాది పేర్కొన్నారు. బుచ్చిబాబు ఫోన్ నుంచి రికవరీ చేసిన వాట్సాప్ చాట్‌పై సీబీఐ దృష్టి పెట్టింది. వంద కోట్ల ముడుపుల చెల్లింపు తర్వాత కొనుగోలు చేసిన భూముల డాక్యుమెంట్లపై దర్యాప్తు చేపట్టింది. సౌత్ గ్రూపునకు ఆప్‌కు మధ్య కవిత దళారిగా వ్యవహరిస్తూ 100 కోట్ల ముడుపులు చెల్లించడంలో కీలకపాత్ర పోషించారని సీబీఐ అభియోగం. అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి సీబీఐ దర్యాప్తు చేస్తోంది. ఐపీసీ 120బి కింద కుట్ర కోణంలోనూ దర్యాప్తు చేపట్టింది. కాగా, ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను సీబీఐ అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఇప్పటికే ఆమెను అరెస్టు చేయగా జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉంది. తాజాగా తాము కవితను అరెస్టు చేసినట్లు గురువారం మధ్యాహ్నం ఆమె కుటుంబ సభ్యులకు సీబీఐ అధికారులు తెలిపారు. దీంతో కవిత అరెస్టును సవాల్ చేస్తూ ఆమె తరపు న్యాయవాది నితీష్ రాణా.. రౌస్ అవెన్యూ ప్రత్యేక కోర్టును ఆశ్రయించారు. గురువారం రంజాన్ సెలవు నేపథ్యంలో ప్రత్యేక న్యాయమూర్తి మనోజ్‌కుమార్ ముందు ఈ అంశాన్ని ప్రస్తావించారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా అరెస్టు చేయడం సరికాదన్నారు. ముందుగా చెప్పాలంటూ కోర్టు ఆదేశాలు ఉన్నాయని గుర్తు చేశారు. దీంతో మద్యం కుంభకోణం కేసును తాను గతంలో విచారించలేదని న్యాయమూర్తి పేర్కొన్నారు. అత్యవసర కేసులు మాత్రమే ప్రస్తుతం పరిశీలిస్తామని చెప్పారు. దీనిని శుక్రవారం రెగ్యులర్ కోర్టు ముందు ప్రస్తావించాలని సూచించారు. అనంతరం రాణా మీడియాతో మాట్లాడుతూ.. కవిత అరెస్టు అన్యాయమని, ఎలాంటి నోటీసు లేకుండా అరెస్టు చేయడం సరికాదని పేర్కొన్నారు. ఇదే విషయం శుక్రవారం రెగ్యులర్ కోర్టు ముందు ప్రస్తావిస్తామని చెప్పారు.

### కవిత రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను విచారణ కోసం అయిదు రోజుల కస్టడీ కోరుతూ సీబీఐ రౌస్ అవెన్యూ కోర్టులో రిమాండ్ పత్రాలను సమర్పించింది. కవిత రిమాండ్ రిపోర్టులో సీబీఐ అధికారులు పలు సంచలన విషయాలు పొందుపర్చారు. కవితే రూ. 100 కోట్లు చెల్లించినట్లు పేర్కొంది. కవితకు చెందిన జాగృతి సంస్థకు శరత్ చంద్రారెడ్డి రూ.80 లక్షల ముడుపులు చెల్లించినట్లు అభియోగం మోపింది. డబ్బుల కోసం శరత్ చంద్రారెడ్డిని కవిత బెదిరించారని తెలిపింది.

ల్యాండ్ డీల్ చేసుకోకపోతే తెలంగాణలో బిజినెస్ ఎలా చేస్తావో చూస్తానని శరత్ చంద్రారెడ్డిని కవిత బెదిరించారని పేర్కొంది. అసలు భూమే లేకుండా వ్యవసాయ భూమి కొనుగోలు చేసినట్లు అగ్రిమెంట్లు, రిజిస్ట్రేషన్ పత్రాలు సృష్టించినట్లు పేర్కొంది. నకిలీ భూ విక్రయం పేరుతో శరత్ చంద్రారెడ్డి నుంచి రూ. 14 కోట్లు కవిత తీసుకున్నారని రిపోర్టు రిపోర్టులో వెల్లడించింది. మహబూబ్‌నగర్‌లో వ్యవసాయ భూమి ఉందని, దాన్ని కొనుగోలు చేసినట్లు రూ. 14 కోట్లు ఇవ్వాలని శరత్ చంద్రారెడ్డిని కవిత డిమాండ్ చేశారు. అసలు ఆ భూమి సంగతి, దాని ధర ఎంతో తెలియనందువల్ల తను రూ.14కోట్లు ఇవ్వలేనని అన్నారు శరత్. మొత్తం డబ్బులు ఇవ్వకపోతే తెలంగాణలో అరబిందో ఫార్మా బిజినెస్ ఉండదని కవిత బెదిరించినట్లు పేర్కొంది.

ఒక్కో రిటైల్ జోన్‌కు రూ.5 కోట్ల చొప్పున 5 రిటైల్ జోన్‌లకు రూ.25 కోట్లు ఇవ్వాలని శరత్ చంద్రారెడ్డిని కవిత డిమాండ్ చేశారని సీబీఐ చెబుతోంది. ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డిని కూడా కవిత రూ. 50 కోట్లు డిమాండ్ చేశారని, తన కుమారుడు మాగుంట రాఘవ ద్వారా కవితకు ఆయన రూ.25కోట్లు చెల్లించారని తెలిపింది. కేజ్రీవాల్ అనుచరుడు విజయనాయర్‌కు కవితే రూ.100కోట్లు చెల్లించారని చెప్పింది. ఇండోస్పిరిట్లో కవిత 65 శాతం వాటా పొందారని, గోవాకు రూ.44.45 కోట్లు హవాలా మార్గంలో బదిలీ చేశారని సీబీఐ పేర్కొంది. ఈ డబ్బును కవిత పీఏ అశోక్ కౌశిక్ హవాలా డీలర్లకు చేర్చాడని, ఈ విషయాలన్నింటిపైనా కవిత సరైన సమాధానాలు చెప్పడం లేదని తెలిపింది. ఆమెను 5 రోజులు కస్టడీలోకి తీసుకొని మరిన్ని విషయాలను రాబట్టాలని ప్రత్యేక కోర్టును కోరింది సీబీఐ. కాగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను సీబీఐ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.

# తప్పు చేస్తే చర్యలు తప్పవు


-మొదటి పేజి తరువాయి

సజావుగా జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. కనీస మద్దతు ధర అమలయ్యేలా చూడాలని, రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడే పరిష్కరించాలని సూచించారు.

కొన్ని చోట్ల తేమ ఎక్కువగా ఉందని చెప్పి వ్యాపారులు, మిల్లర్లు ధరలో కోత పెడుతున్నారని తమ దృష్టికి వచ్చిందని సీఎం అన్నారు. అందుకే ధాన్యాన్ని మార్కెట్లకు తెచ్చే ముందు ఆరబెట్టాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. కల్లాల నుంచి ధాన్యాన్ని నేరుగా మార్కెట్లకు తరలిస్తే తేమ శాతం ఎక్కువగా ఉంటుందని చెప్పారు. ధాన్యం ఆరబెట్టేందుకు మార్కెట్ యార్డుల్లోనే తగిన ఏర్పాట్లు చేయాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి దొంగతనం వంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను ఏ రోజుకారోజు రాష్ట్ర స్థాయి నుంచి పర్యవేక్షించాలని ఆదేశించారు. సంబంధిత విభాగాల అధికారులు పలు జిల్లాలకు వెళ్లి క్షేత్ర స్థాయిలో కొనుగోళ్లు జరుగుతున్న తీరును పరిశీలించాలని సూచించారు.

### తాగునీటికి ఇబ్బంది లేకుండా..

ఉమ్మడి జిల్లాలకు నియమించిన ప్రత్యేక అధికారులు తాగునీటి ఇబ్బందులున్న చోటికి స్వయంగా వెళ్లి పరిశీలించాలి. సమస్యను పరిష్కరించే చర్యలను



ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలి. హైదరాబాద్ లో తాగునీటి సరఫరాకు ఢోకా లేకుండా చర్యలు తీసుకోవాలి. డిమాండ్ మరింత పెరిగినా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి. అవసరమైతే నాగార్జునసాగర్ డెడ్ స్టోరేజీ నుంచి నీటిని హైదరాబాద్ కు తెచ్చుకోవాలి. కృష్ణా బేసిన్ లో నీటి లభ్యత లేనందున ఎగువన నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి తాగునీటిని తెచ్చుకునేలా కర్ణాటక ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలి. ఉద్దేశ పూర్వకంగా తాగునీటి సరఫరాకు ఆటంకం కల్పించిన వారిని వెంటనే ఉద్యోగాల నుంచి తొలగిస్తాం.

### వారిపై ఫిర్యాదుకు చర్యలు..

తాగునీటి సరఫరాకు ఉమ్మడి జిల్లాలకు నియమించిన సీనియర్ ఐఏఎస్ అధికారులు ధాన్యం కొనుగోళ్లను కూడా పర్యవేక్షించాలని సీఎం సూచించారు. వడగండ్ల వానలు వచ్చినా ఇబ్బంది లేకుండా అన్ని మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఎన్నికల టైమ్ కావటంతో కొన్ని చోట్ల రాజకీయ లబ్ధి కోసం ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు తప్పుడు ఫిర్యాదులు, ఉద్దేశపూర్వక కథనాలు వస్తున్నాయని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు. అటువంటి వాటిపై వెంటనే ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేయాలని సీఎం ఆదేశించారు.

### సమస్య పరిష్కారానికి కృషి..


రాష్ట్రంలోని అన్ని పట్టణాలు, గ్రామాల్లో తాగునీటికి ఇబ్బంది తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. ఎండల దృష్ట్యా రాబోయే రెండు నెలలు మరింత కీలకమని సీఎం అప్రమత్తం చేశారు. గతేడాదితో పోలిస్తే ఎక్కువ నీటిని సరఫరా చేస్తున్నప్పటికీ ప్రజల అవసరాలకు సరిపోవటం లేదని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. అప్పటి కంటే భూగర్భ జల మట్టం పడి పోవటంతో ప్రజలు కేవలం నల్లా నీటిపైనే ఆధారపడటంతో ఈ పరిస్థితి తలెత్తిందన్నారు. ఫిర్యాదుపై వెంటనే స్పందించి తాగునీటి సరఫరాను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలని సూచించారు.

## బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థిగా సుధీర్‌కుమార్.. ప్రకటించిన కేసీఆర్



హైదరాబాద్: లోక్‌సభ ఎన్నికల్లో వరంగల్ బీఆర్ఎస్ అభ్యర్థిగా హన్మకొండ జెడ్పీ చైర్మన్ మారేపల్లి సుధీర్‌కుమార్ అభ్యర్థిత్వాన్ని పార్టీ అధినేత కేసీఆర్ ఖరారు చేశారు. ఈ మేరకు పార్టీ శుక్రవారం( ఏప్రిల్ 12)అధికారికంగా ప్రకటన విడుదల చేసింది. వరంగల్ అభ్యర్థిని నిర్ణయించేందుకు జిల్లా నేతలతో కేసీఆర్ ఎర్రవెల్లిలోని ఫాంహౌజ్‌లో శుక్రవారం భేటీ అయ్యారు. ఈ భేటీకి ఇటీవలే పార్టీని వీడిన స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యకు కూడా పిలుపు అందడంతో వరంగల్ నుంచి ఆయన పోటీ చేస్తారన్న ప్రచారం ఒక దశలో ఊపందుకుంది. చివరకు సుధీర్‌కుమార్‌ను బరిలోకి దింపాలని కేసీఆర్ నిర్ణయించారు. వరంగల్ నుంచి ఇప్పటికే బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి కూతురు కడియ్యం కావ్య కాంగ్రెస్‌లోకి వెళ్లడంతో బీఆర్ఎస్ తాజాగా మళ్లీ అభ్యర్థిని ప్రకటించాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాగా, ప్రస్తుతం వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలో విచిత్ర పరిస్థితి నెలకొం?ది. బీఆర్ఎస్‌కు ప్రత్యర్థులుగా ఉన్న రెండు ప్రధాన పార్టీల నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులిద్దరూ బీఆర్ఎస్‌ను ఇటీవల వీడి టికెట్ తీసుకున్న వారే కావడం గమనార్హం. దీంతో బీఆర్ఎస్‌కు తమ పార్టీ నుంచి వెళ్లిన వారిపైనే పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక్కడ బీజేపీ నుంచి వర్ధన్నపేట బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, కాంగ్రెస్ నుంచి స్టేషన్ ఘన్‌పూర్ కడియం కావ్య బరిలో ఉన్నారు.

## ఉప్పల్ మ్యాచ్ టికెట్లు నిమిషాల్లో సోల్డ్ అవుట్.. క్రికెట్ అభిమానులకు మరోసారి నిరాశ



హైదరాబాద్: నగరంలో క్రికెట్ అభిమానులకు మరోసారి నిరాశే ఎదురైంది. మరోసారి ఉప్పల్ మ్యాచ్ టికెట్స్ దొరకకుండా చేసారంటూ అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉప్పల్‌లో ఈ నెల 25న బెంగళూరు రాయల్ ఛాలెంజర్స్, మే 2న రాజస్థాన్ రాయల్స్ జట్లు తలపడనున్నాయి. టికెట్లను పేటీఎంలో నిర్వాహకులు విక్రయానికి పెట్టారు. పెట్టిన మరునిమిషమే సోల్డ్ అవుట్ చూపిస్తున్నాయని అభిమానుల ఆవేదన చెందుతున్నారు. పేటీఎంలో ఎన్ని టికెట్స్ విక్రయిస్తున్నారో సన్‌రైజర్స్ యాజమాన్యం లెక్క చెప్పడం లేదు. టిక్కెట్లు దొరక్క అభిమానుల తీవ్ర నిరాశ చెందుతున్నారు. బ్లాక్ లో టికెట్స్ అమ్ముకుంటున్నారంటూ మండిపడుతున్నారు

## తెలంగాణలో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

-మొదటి పేజి తరువాయి



బీజేపీ పేదలకు, తెలంగాణకు వ్యతిరేక పార్టీ అని వ్యాఖ్యలు చేశారు. సిలేరును లాక్కుని తెలంగాణకు అన్యాయం చేసిన పార్టీ అని అన్నారు. పదేళ్లలో బీజేపీ చేసిన ఒక్క మంచి పని ఉందా? అని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అని రేవంత్ రెడ్డి బురదజల్లారని.. ఇప్పుడు బడే మియ అంటున్నారంటూ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీజేపీ ఒక్కటై తెలంగాణలో బీఆర్ఎస్ లేకుండా చేయాలనే కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. ఇంటికి రెండేడ్లు, నిరుద్యోగ భృతి ఇస్తానని, రైలు తెస్తానని అబద్ధాలు చెప్పి ఉప ఎన్నికల్లో గెలిచాలరని.. మొన్నటి ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెట్టారన్నారు. ప్రత్యర్థుల తప్పుడు ప్రచారాలను సోషల్ మీడియా వేదికగా కార్యకర్తలు పని చేయాలని కోరారు. బీజేపీని ఓడించే శక్తి బీఆర్ఎస్‌కే ఉందని ముస్లిం సోదరులు గుర్తించాలన్నారు. ఇచ్చిన హామీలు తప్పిన కాంగ్రెస్ మెడలు వంచాలంటే ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలవాలని హరీష్‌రావు పేర్కొన్నారు.

## సై అంటే సై!

-మొదటి పేజి తరువాయి

ఒకసారి పరిశీలిస్తే.....ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ....ఇప్పటికే అమలు చేసిన పలు గ్యారెంటీ లను ప్రజల్లో బలంగా ప్రచారం చేసుకుంటుంది.ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం,రూ.500 లకే గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల ఉచిత విద్యుత్,ఆరోగ్యశ్రీ భీమా పెంపు,ఇందిరమ్మ ఇండ్లు....వంటి పథకాలను కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి తీసుకెళ్తుంది. రానున్న రోజుల్లో పంటల భీమా,రైతు భరోసా, వరికి బొనస్, పెన్షన్లు తదితర హామీలను రానున్న రోజుల్లో అమలు చేయనున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతుంది.ఇదిలా ఉంటే రాష్ట్రంలోని ఓటర్లలో సగం జనాభా ఉన్న మహిళా ఓటర్లపై కాంగ్రెస్ స్పెషల్ ఫోకస్ పెట్టింది.కాగా రాష్ట్రంలోని పలు పార్లమెంట్ నియోజకవర్గాల్లో పురుష ఓటర్లతో పోల్చితే మహిళా ఓటర్లె ఎక్కువగా ఉన్నారు. అలాంటి స్థానాలలో కాంగ్రెస్ ఎక్కువ శ్రద్ధ పెడుతుంది.ఇటు అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా ఓటర్ల ఆధిపత్యం ఉన్న సెగ్మెంట్ల పై కూడా కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక దృష్టి పెట్టింది.ప్రభుత్వం మహాలక్ష్మి పథకం కింద అమలు చేస్తున్న గ్యారెంటీలను మహిళా ఓటర్లకు బలంగా ప్రచారం చేసుకుంటుంది.ఇటీవలే తుక్కుగూడ లో జరిగిన జన జాతర సభలో కూడా పెద్ద సంఖ్యలో మహిళలను పార్టీ సమీకరించింది.అధికారంలోకి వచ్చిన తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల తో పాటు గత ప్రభుత్వ హయంలో జరిగిన వైఫల్యాలను కూడా కాంగ్రెస్ బలంగా ప్రచారం చేస్తుంది. మేడిగడ్డ బ్యారేజ్ డ్యామేజ్,కాళేశ్వరం ప్రాజెక్ట్ లో అవినీతి,ఫోన్ ట్యాపింగ్ ,గొర్రెల స్కాం, ఆవుల స్కాం....ఇలా అనేక వైఫల్యాలను ఎత్తిచూపుతూ....ఆ పార్టీనీ మరింత బలహీన పరిచేందుకు ఆ పార్టీ నేతలను వరుసగా కాంగ్రెస్ లో చేర్చుకుంది.ఆ పార్టీ నుంచి వచ్చే వలస నేతలకు పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఇచ్చి ముల్లును ముల్లుతోనే తీసే వ్యూహానికి కాంగ్రెస్ తెర లేపుతుంది.ఎన్నికల ప్రచార తీవ్ర రూపం తీసుకునే సమయానికి గులాబీ పార్టీని మరింత వీక్ చేసేందుకు బిఆర్ఎస్ ను ఉచ్చులో బిగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటోంది.పదేళ్లు పాలించి హ్యాట్రిక్ విజయం సాధించాలి అనుకున్న బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు బ్రేక్ ఇచ్చారు.దీంతో ప్రతిపక్ష హోదాలోకి వెళ్లిపోయిన గులాబీ పార్టీ కాంగ్రెస్ నాలుగు నెలల పాలనలో రైతులకు కష్టాలు మొదలు అయ్యాయని, రాష్ట్రంలో త్రాగు నీటి,సాగు నీటి కరువు ఏర్పడిందని,కరెంటు కోతలు మొదలు అయ్యాయని.....ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ పై విమర్శలు గుప్పిస్తూ ఈ అంశాలనే ఎన్నికల ప్రచారానికి వాడుకుంటుంది.పదేళల్లో లేని కరువు కాంగ్రెస్ ఏర్పడిన నాలుగు నెలలో వచ్చిందని దానికి కాంగ్రెస్ అసమర్థత, చేతే గాని పాలనే కారణమని,ఈ కారును ప్రకృతి తెచ్చిన కరువు కాదని కాంగ్రెస్ తెచ్చిన కరువని గులాబీ పార్టీ ఆరోపిస్తోంది.మరోవైపు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పొలం బాట పట్టారు. ప్రతిపక్ష నేత హోదాలో పొలం బాట పట్టి రైతులతో ముచ్చటించి వారికి ధైర్యం ఇస్తున్నారు.సాగునీటి సరఫరా చేయకపోవడం తో రైతులకు జరిగిన నష్టానికి పరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేసీఆర్ డిమాండ్ చేశారు. నాలుగు నెలలోనే 200 మందికి పైగా రైతులు మరణించారని.....ఆ కుటుంబాలకు ప్రభుత్వం ఆదుకోవాలని కూడా అయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# సంపాదకీయం

## హై జంప్ చేస్తున్న బంగారం, వెండి

ఇటీవలి కాలంలో బంగారం ధరలు భారీగా పెరుగుతున్నాయి, ప్రతి రోజూ కొత్త గరిష్టాన్ని తాకుతున్నాయి. వెండి కూడా వేగంగా పెరుగుతోంది, రికార్డ్ స్థాయికి చేరింది. ఎల్లో మెటల్, సిల్వర్ మెరుపుల వెనుక చాలా కారణాలున్నాయి. వెండి కిలో లక్ష రూపాయలకు చేరుకుంటుందని మార్కెట్ ఎక్స్‌పర్ట్‌ల అంచనా.స్థూల ఆర్థిక కారణాలతో పాటు, ప్రపంచంలోని కొన్ని దేశాల మధ్య ఉద్రిక్తతలు, యుద్ధాలు బంగారం, వెండి ధరల ర్యాలీకి కారణంగా మారాయి. ముఖ్యంగా, యూఎస్ సెంట్రల్ బ్యాంక్ ఫెడరల్ రిజర్వ్ తీసుకునే నిర్ణయాలు, చేసే కామెంట్లు స్వర్ణం, రజతం రేట్లను బలంగా ప్రభావితం చేస్తున్నాయి. అమెరికాలో, ఈ క్యాలెండర్ సంవత్సరంలో 3 దఫాలుగా వడ్డీ రేట్లు తగ్గుతాయని యూఎస్ ఫెడ్ ఛైర్ జెరోమ్ పావెల్ ఇటీవల హింట్ ఇచ్చారు. దీంతో, గ్లోబల్ ఇన్వెస్టర్లు ట్రెజరీ బాండ్లు, ఇతర గవర్నమెంట్ సెక్యూరిటీల నుంచి డబ్బు వెనక్కు తీసుకుని పసిడిలోకి పంప్ చేస్తున్నారు. ఇదే కారణం వల్ల వెండి కూడా లాభపడుతోంది. 2023లో బంగారం ధరలు దాదాపు 13 శాతం పెరిగాయి. వెండి ధర సుమారు 7.19 శాతం పెరిగింది. 2024 డేటాను పరిశీలిస్తే, ఈ ఏడాది ఏప్రిల్ 08 వరకు, సిల్వర్ సుమారు 11 శాతం పెరిగింది, గోల్డ్ దాదాపు 15 శాతం జంప్ చేసింది.పసిడి, వెండి మార్కెట్‌లో కనిపిస్తున్న ఈ వేగం ఇప్పట్లో తగ్గే సూచనలు కనిపించడం లేదని బ్రోకరేజీ సంస్థ మోతీలాల్ ఓస్వాల్ చెప్పింది. భవిష్యత్‌లో వెండి కిలోకు రూ.92 వేల నుంచి రూ.లక్ష వరకు చేరవచ్చని లెక్కగట్టింది.స్పాట్ రేట్ల విషయానికి వస్తే.. తెలుగు రాష్ట్రాల్లో ఈ రోజు 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర ? 73,400 వరకు పలుకుతోంది. కిలో వెండి రేటు ? 85,000 గా ఉంది.ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు అంతర్జాతీయ పెట్టుబడిదార్లను రక్షణాత్మక వైఖరి వైపు నెడుతున్నాయి. ప్రపంచ ఆర్థిక వృద్ధిలో వేగం తగ్గడంతో... తమ దేశాల మీద ఆ ప్రతికూల ప్రభావాన్ని తగ్గించుకోవడానికి వివిధ కేంద్ర బ్యాంక్‌లు భారీ స్థాయిలో బంగారం కొని నిల్వ చేసుకుంటున్నాయి. అందుకే, సేఫ్ హెవెన్ గోల్డ్‌కు డిమాండ్ పెరిగింది. పసిడి కొంటున్న వాళ్లే వెండి మీదా నమ్మకం పెడుతున్నారు. అంతేకాకుండా... దేశీయంగా ఁ అంతర్జాతీయంగా తయారీ రంగం ఊపందుకుంది. తయారీ రంగంలో, ముఖ్యంగా ఆటోమోటివ్, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్, మెడికల్ విభాగాల్లో వెండిని విరివిరిగా ఉపయోగిస్తారు. దీనివల్ల కూడా రజతం కొనుగోళ్లు పెరిగాయి. సౌరశక్తికి డిమాండ్ పెరగడం వల్ల కూడా వెండి మెరుపులు పెరిగాయిబంగారం ధరలు పెరిగేందుకు ప్రస్తుతం పలు కారణాలున్నాయి. ప్రధాన కారణం అంతర్జాతీయంగా బంగారం ధరలు పెరగడమే. అమెరికా తన మానిటరీ పాలసీని ఈ ఏడాది చివరిలో కాస్త సడలింపు చేస్తుందనే అంచనాలు బంగారం ధరల ర్యాలీకి దోహదం చేశాయి.యూఎస్ గోల్డ్ ఫ్యూచర్స్ 0.9 శాతం పెరిగి 2,185.5 డాలర్లను చేరుకున్నాయి. అంతర్జాతీయంగా పెరిగిన ఈ ధరలు ప్రస్తుతం దేశీయంగా ధరలు పెరిగేందుకు కారణమయ్యాయి. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక అనిశ్చితి పరిస్థితులు, భౌగోళిక రాజకీయ టెన్షన్లతో 2024లో బంగార ధర రూ.70 వేలను తాకుతుందని ఇండస్ట్రీ బాడీ ఆల్ ఇండియా జెమ్ అండ్ జ్యూవెల్లరీ డొమెస్టిక్ కౌన్సిల్(జీజేసీ) చెప్పినట్లు ఎకనామిక్ టైమ్స్ ఈ ఏడాది ప్రారంభంలోనే రిపోర్టు చేసింది.ఒకవేళ ఆర్థిక పరిస్థితులు మరింత దారుణంగా మారితే, రక్షణాత్మక ఆస్తులకు (డిఫెన్సివ్ అసెట్స్) డిమాండ్ పెరగనుందని జీజేసీ చెప్పినట్లు తన కథనంలో పేర్కొంది. దీంతో అంచనాలకు మించి ధరలు పెరుగుతాయని తెలిపింది.2023లో కూడా 13 శాతం రిటర్నులతో బంగారం అత్యంత ఆకర్షణీయమైన పెట్టుబడి సాధనం.భారతీయ సంస్కృతిలో ముఖ్యంగా ఇళ్లలో జరిగే కార్యక్రమాలలో బంగారం ప్రముఖమైన స్థానాన్ని దక్కించుకుంది.సాధారణంగా భారత్‌లో వార్షిక బంగారు డిమాండ్‌లో సుమారు 50 శాతం పెళ్లిళ్ల నుంచే వస్తుందని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ చెబుతోంది. బంగారానికి అతిపెద్ద మార్కెట్లలో భారత్ కూడా ఒకటిగా ఉంటుంది.అయితే, ప్రస్తుతం అత్యధికంగా ఉన్న ధరలతో, జ్యూవెల్లరీ డిమాండ్‌పై ప్రభావం చూపుతుందని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ తన రిపోర్టులో పేర్కొంది. జ్యూవెల్లర్స్ తమ స్టాక్‌ను తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపింది. అంతేకాక, పెళ్లి వేడుకలకు ముహూర్తాలు కూడా ప్రతి సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది కాస్త తక్కువగా ఉన్నాయి. అందుకే, వెడ్డింగ్ రిటైల్ జ్యూవెల్లరీకి కూడా డిమాండ్ తగ్గే అవకాశం ఉందని తన రిపోర్టులో తెలిపింది.మే నెల ప్రారంభంలో అక్షయ తృతీయ వేడుక ఉండటంతో, రిటైల్ జ్యూవెల్లరీ డిమాండ్ కాస్త పెరిగే అవకాశం ఉందని అంచనావేస్తోంది.ప్రపంచంలో బంగారాన్ని ఎక్కువగా కొనే దేశాల్లో చైనా, భారత్ రెండూ కూడా ప్రముఖమైన స్థానాన్నే సంపాదించుకున్నాయి.2023 క్యూ4లో చైనా వద్ద 2,235.39 టన్నుల బంగారు రిజర్వులుంటే, భారత్ వద్ద 803.58 టన్నుల బంగారం నిల్వలున్నాయి. గత ఏడాది చైనా అత్యధికంగా తన బంగారు నిల్వలను పెంచుకుంది.గత ఐదేళ్లుగా భారత్‌లో బంగారం డిమాండ్ 700 నుంచి 800 మెట్రిక్ టన్నుల మధ్య ఉంటుంది.2024లో ఈ రేంజ్‌ను మించి 800 నుంచి 900 టన్నులకు చేరుకుంటుందని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ ఇండియన్ ఆపరేషన్స్ సీఈవో పీఆర్ సోమసుందరమ్ చెప్పారు

# ప్రపంచ మేధస్సు గల జ్ఞాన సూర్యుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్

**భారతదేశ దిక్సూచి సామాజిక ఉద్యమ సూర్యుడు**



డాక్టర్ భీంరావు రాంజీ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా భారత దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ప్రపంచ మేధావి, భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత, భారతదేశ ప్రథమ మేధావి, న్యాయ కోవిదుడు, విశ్వ విఖ్యాత ఉపన్యాసకుడు, ప్రజాస్వామ్యవాది, ఆర్థికవేత, తత్వవేత, స్త్రీల జనోద్ధారకుడు,బహుభాషా కోవిదుడు, రాజకీయ దురంధరుడు, ప్రపంచంలో 5 వ మేధావి, ప్రజా సామ్యవాది, భారత ప్రజలకు మానవ హక్కులు పౌర హక్కులు నోసంగిననేత దళిత బహుజన దాస్య విమోచకుడు, ప్రపంచ పీడత జన వైతాళితుడు, భారతదేశ కార్మిక శ్రామిక జన బాంధవుడు, కార్మికులకు బోనస్ భవిష్యనిధి వసతులు స్త్రీలకు ప్రసూతి సెలవులు. కార్మికులకు 8 గంటలపని, బోనస అదనపు బత్యములు కల్పించిన నాయకుడు, న్యాయ శాస్త్రం, అర్థశాస్త్రం, సమాజ శాస్త్రం, చరిత్ర, మానవ పరిణామ శాస్త్రం, విజ్ఞాన శాస్త్రం లలో ప్రపంచంలోని మూడు దేశాల యూనివర్సిటీలనుండి పీ.జీ. పట్టాలు పొందిన మహానీయుడు, భారతదేశ దశ, దిశ మార్చిన బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి భారతదేశ ప్రజల పెన్నిధి స్ఫూర్తి ప్రదాత, ప్రజ్ఞాశాలి, చీకటి కడుపులోనుంచి చీల్చుకొచ్చిన సామాజిక విప్లవ జ్యోతి తేదీ: 14-04-1891 నా నేటి మధ్యప్రదేశ్ రాష్ట్ర ఇందూర జిల్లాలోని " మౌ " ( య%శీ%. హెచ్. ఓ. డబ్లు. మిలిటరీ హెడ్ క్వార్టర్ ఆప్ వెపన్స్) కంటోన్మెంట్ పట్టణంలో మంగళవారం నాడు మధ్యాహ్నం12:00 గం"లకు మిలిటరీ లో సుబేదార్ మేనేజర్ గా పనిచేస్తున్న శ్రీ రాంజీ మాలోజి సక్పాల్ అంబవాడేకర్. శ్రీమతి బీమా బాయిలకు 14వ సంతానముగా భాగ్య విధాత భీమ్ రావు రాంజీ అంబేద్కర్ జన్మించారు. వీరి పూర్వీకులది మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లా అంబవాడ గ్రామం. తన అన్న ఆనందరావుతో కలిసి 07-11-1896 న సతారా లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేరాడు. అంబేద్కర్ తల్లి బీమాబాయి 14-04-1897 లో మరణించింది. తల్లిదండ్రులు ఆయనకు పెట్టిన పేరు భీమ్రావు. వీరి పాఠశాల గురువు ఇంటి పేరు అంబేద్కర్ . పాఠశాల తరగతి ఉపాధ్యాయుడికి ప్రియమైన శిష్యుడు కాబట్టి వారి ఇంటి పేరు అంబవాడేకర్ కాబట్టి ఆ ఉపాధ్యాయుడి ఇంటి పేరును అంబవాడేకర్ ఇంటి పేరును సవరించి అంబేద్కర్ గా మార్చాడు. అప్పటినుండి భీ%శీ%రావు అంబేద్కర్ గా మారినది. అదే బి.ఆర్ అంబేద్కర్ గా వాడుకలోకి వచ్చింది. రామ్ జీ మాలోజీ సక్పాల్ తన ఉద్యోగ విరమణనంతరం మహారాష్ట్ర కొంకాన ప్రాంతమైన దపోలిలో స్థిరపడాలనుకుని సతార పాఠశాలలో అంబేద్కర్ ని చేర్పించారు. కానీ సతార పాఠశాలలో తన ఇద్దరు కుమారులను అగ్రవర్ణాల విద్యార్థులు అంటరానితనంతో హీనంగాచూసినందున అక్కడి నుండి నివాసం బొంబాయిలోని పరేల్ కు మార్చడం జరిగింది. బొంబాయిలోని ఎల్ఫిన్ స్టన్ ఉన్నత పాఠశాలలో ఆనందరావు. అంబేద్కర్ ను తిరిగి చేర్పించాడు. ఆనాటి బాల్యవివాహాల పద్ధతి ప్రకారం అంబేద్కర్ కు 14-04-1906 నాటికి 17 సం"ల వయసులో బిక్కు వలంగ్ కర్ రెండవ పుత్రిక( రాణి మొదటి పేరు) అయిన రమాబాయి తొమ్మిది సంవత్సరాల వయసులో ఉండగా బొంబాయిలోని బైకుల చేపల మార్కెట్ ముగిసిన తరువాత రాత్రి పూట వివాహం 9 గంటలకు జరిగింది. తేదీ 14-4-1907లో ఎల్ఫిన్ స్టోన్ ఉన్నత పాఠశాల నుండి మెట్రిక్ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడయ్యాడు. అంటరాని కులానికి చెందిన అంబేద్కర్ మెట్రిక్ ఉత్తీర్ణుడైన భారతదేశంలో మొదటి వ్యక్తి కావడం గొప్ప విశేషం. 1910 లో ఎల్ఫిన్ స్టాన్ కళాశాల నుండి ఇంటర్మీడియట్ ఉత్తరుడైన ఇదే కళాశాల నుండి 1912 న బిఏ రాజనీతి, అర్థశాస్త్రంతో ఉత్తీర్ణుడయ్యాడు. ఉన్నత చదువుల అనంతరం కొంతకాలం బరోడా మహారాజు గారి సంస్థానంలో పనిచేయుటకు శరత్ ప్రకారం జనవరి 1913లో నెలకు రూ.25 /- చొప్పున ఉపకార వేతనం చెల్లించుటకు ఒప్పందం కుదిరినది. 2 ఫిబ్రవరి1913 లో తండ్రి రాంజీ సత్పాల్ మరణించినాడు. 20 జూలై 1913లో ఉన్నత విద్య కై అమెరికా వెళ్లి కొలంబియా విశ్వవిద్యాలయంలో చేరాడు. 1915 జూన్ లో " ప్రాచీన భారతదేశ వాణిజ్యం" ఎం.ఏ. పి.జి.డిగ్రీ అంబేద్కర్ కు ప్రధానం చేశారు. అమెరికా డాక్టరేట్ పొందిన ప్రథమ భారతీయుడుగా ఆయన చరిత్రకు ఎక్కడు. అక్కడ ఉన్నప్పుడు 9వ మే 1916న మానవ పరిణామ శాస్త్ర సెమినార్ లో భారత దేశంలో కులాలు వాటి యంత్రాంగం పుట్టుక అభివృద్ధి అన్న అద్భుతమైన సిద్ధాంత వ్యాసాన్ని వ్రాసి చదివారు. ఈ యొక్క రచన ఆయనను ప్రపంచ మేధావులలో ప్రథమ స్థానంలో నిలిపింది. అంబేద్కర్ తన భోజన ఖర్చులను తగ్గించుకుని పుస్తకాలు కొనేవారు. అర్ధాకలితో ఒక చేప ముక్క ఒక కాఫీ. ఒక బ్రెడ్ ముక్క తిని రోజుకు 18 గంటలు చదువుతూ ఉండేవారు. నీగ్రోలకు స్వేచ్ఛ స్వాతంత్రాలు ప్రసాదించే అమెరికా సంయుక్త రాష్ట్రల 14వ రాజ్యాంగ సవరణ ఆయనను ఉత్తేజితున్ని చేసింది. 21 ఆగస్టులో 1917లో తిరిగి భారతదేశం వచ్చాడు. సెప్టెంబరు 1917లో పై చదువుల కొరకు (య%శీ%. యాస్. సి. న్యాయ శాస్త్రం) చదవడానికి తిరిగి లండన్ వెళ్ళాడు. అదే విశ్వవిద్యాలయంలో చేరాడు యం.యాస్ .సి మధ్యలో ఆపి ఉపకార వేతన కాలం ముగిసింది. తిరిగి రమ్మని బరోడా సంస్థానం నుండి ఆదేశాలు అందుకొని లండన్ విశ్వవిద్యాలయం నుండి తగిన అనుమతి పొంది భారతదేశనికి తిరిగి వచ్చాడు. లండన్ నుండి వచ్చాక బరోడా సంస్థానంలో ఒప్పందం ప్రకారం డా" అంబేద్కర్ రక్షణ శాఖ కార్యదర్శిగా ఉద్యోగంలో చేరాడు. అంటరాని కులం కారణంగా అటెండర్లు. చిన్న ఉద్యోగులు కూడా ఫైళు చేతికి ఇచ్చేవారు కారు. హీనంగా చూసేవారు, ఉండడానికి ఇల్లు ఎవరూ అద్దెకి ఇవ్వలేరు. పార్సీ సత్రంలో కొన్నాలున్న తర్వాత అంటరాని వాడని తెలిసి అక్కడినుండి ఖాళీ చేయించారు. విద్యార్థి దశలో త్రాగడానికి నీళ్ళు ఇవ్వక అంటరానివాడివాన్ని కొట్టారు. తన అన్న ఆనందరావుతో బొంబాయి నుండి గోరె%శీ% గావు గ్రామానికి అద్దెకు ఎడ్ల బండిలో ప్రయాణిస్తుండగా అద్దెకు బండి ఇవ్వమని కులం తెలిసి మార్గమధ్యలో ఆయనను నిర్దాక్షిణ్యంగా కిందకు నెట్టి వేశారు. తోటి విద్యార్థులు ఎవరు తరగతిలో చేయలేని లెక్కను ఉపాధ్యాయుని ఆదేశం ప్రకారం బోర్డుపై చేయడానికి వెళ్లినందుకు ఆ విద్యార్థులందరూ అంబేద్కర్ బోర్డును తాకితే బోర్డు వెనుకున్న భోజనాలు మైల పడతాయని భోజనాలు తీసుకొని బయటకు పరిగెత్తారు. అంటరాని వాడు కనుక సంస్కృతం బోధించడానికి అగ్రవర్ణ ఉపాధ్యాయులు నిరాకరించారు. తరువాత పట్టుదలతో విదేశాలలో సంస్కృతం నేర్చుకొని పండితుడైనాడు. చిన్ననాటి నుండి ఇన్ని అవమానాలు భరించిన డాక్టర్ అంబేద్కర్ కులతత్వాన్ని నిర్మూలించి అంటరానితనాన్ని రూపుమాపి నిమ్మ జాతుల ఉద్ధరణకై పాటుపడతానని ప్రతిజ్ఞ చేశాడు. ఈ అవమానాలు భరించలేక బరోడా సంస్థానంలో నీ ఉద్యోగానికి రాజీనామా చేసి తిరిగి బొంబాయి చేరుకుని కొంతకాలం ట్యూషన్స్ చెప్పుకున్నారు. సైడెన్ హేమ్%శీ% కళాశాలలో ఆర్థిక శాస్త్రంలో ప్రొఫెసర్ గా 1918 నవంబర్లో చేరి 1920 వరకు పని చేసినారు. 1919లో "సౌత్ బరో కమిటి "ముందు నిమ్న వర్గాల వారికి ఓటింగ్ హక్కు గురించి మరియు శాసనసభలో ఈ వర్గాల వారికి రిజర్వుడు స్థానాలు ఉండాలని వాంగ్మూలం ఇచ్చిన మహా నాయకుడు డా" అంబేద్కర్. 1920 జనవరి 31న" మూక్ నాయక్"( అంటే మూగ వాళ్లకు నాయకుడు) అనే పక్ష పత్రికను స్థాపించి బానిసత్వం లో ముగ్గుతున్న నిమ్నజాతీయులను మేల్కొల్పాలని హిందూ సమాజంలోని అసమానతలను తొలగించేందుకు ప్రయత్నించాలని నిమన జాతీయులు విద్యావంతులై గౌరవప్రదమైన వృత్తులను ఎన్నుకోవాలని స్వేచ్ఛ, సమానత్వం, స్వాతంత్ర్యం, సౌభ్రాతత్వం, న్యాయం కొరకు నిరంతరం పోరాటం సాగించాలని ఇలా ఎన్నో ఉత్తేజపరమైన వ్యాసాలు సమతా. జనతా. హెరాల్డ్. ప్ర బుద్ధ. భారత్. నిరంతరం పోరాటం సాగించాలని ఆ పత్రికలో రాస్తూ అహెూరాత్రులు వారి ఉద్ధరణకు కృషి సాగించేవారు. 1920 మార్చ్ లో కొలువపూర్ అస్పృశ్యుల మహాసభకు డాక్టర్ అంబేద్కర్ అధ్యక్షత వహించారు. సంస్థానాధీశుడు సాహు మహారాజ్ కూడా ఈ మహాసభకు హాజరైనారు. తన ఉపన్యాసంలో అస్పృశ్యుల దాస్య సుంకాలనీ డాక్టర్ అంబేద్కర్ తప్పకుండా భగ్నం చేస్తారు. భవిష్యత్తులో దేశవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు ఉన్న ప్రథమ శ్రేణి నాయకుడు అవుతాడని జోష్యంగా చెప్పారు. అదే నిజమైనది కూడా. తరువాత అఖిలభారత అస్పృశ్యుల ప్రథమ మహాసభ సాహూ మహారాజ్ అధ్యక్షతను 1920 మే లో నాగపూర్ లో జరిగింది. డాక్టర్ అంబేద్కర్ తన ఉపన్యాసంలో శాసనసభకు నిమ్నా జాతుల ప్రతినిధులను సంగాలే ఎన్నుకోవాలని తీర్మానాలు చేసి ఆమోదింప చేశారు. సాహు మారాజు గారు చెప్పిన విధంగా భారత దేశంలో పేరు ప్రఖ్యాతలుగాంచిన అంబేద్కర్ సిద్ధాంతం, ఆలోచనలు, దేశంలో ఏ సమస్య వచ్చినా దిక్సూచిగా మన ముందు నిలుస్తాయి. యువతకు విద్య, ఐక్యత, ఆందోళన అనే మహత్తర సూత్రాన్ని ఇచ్చిన అలుపెరుగని పోరాట వీరుడు డాక్టర్ అంబేద్కర్. నవభారత రాజ్యాంగ నిర్మాతగా డాక్టర్ అంబేద్కర్ కి అమెరికా, ఇంగ్లాండ్ వంటి ఆరు దేశాల రాజ్యాంగాలు అక్షరాక్షరం తెలుసు. మరో 16 దేశాల రాజ్యాంగాలపై పూర్తి అవగాహన ఉంది. అందుకే ఆయన రాజ్యాంగ రచన సంఘానికి అధ్యక్షుడిగా ఎన్నుకోబడ్డాడు. వ్యక్తిగత కారణాలవల్ల ఆ సంఘ సభ్యులు(1o6) ఎవ్వరు ఏమాత్రం సహకరించకపోయినా, తానే ఒక్కడిగా 2 సంవత్సరాల11 నెలల 18 రోజులలో, క్షీణిస్తున్న తన ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా నిర్విరామంగా శ్రమించి మన దేశానికి చక్కని రాజ్యాంగాన్ని సమకూర్చాడు. రాజ్యాంగ నిర్మాణ పరంగా ఆయన రుణం తీర్చుకోలేనిదని రాజ్యాంగ పరిషత్ అధ్యక్షుడు, భారత దేశ ప్రథమ రాష్ట్రపతి అయిన డాక్టర్ రాజేంద్రప్రసాద్, రచన సంఘ సభ్యుడు మరియు ప్రథమ రక్షణ శాఖ మంత్రి అయినా టీ.టీ కృష్ణమాచారి, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కోక సుబ్బారావు, మొదలగు వారు ప్రశంసించారు. అంబేద్కర్ రచించిన మన భారత రాజ్యాంగము దక్షిణాఫ్రికా రాజ్యాంగ రచనకు మార్గదర్శకమైనదని నోబుల్ (శాంతి )బహుమతి గ్రహీత అయిన డాక్టర్ నెల్సన్ మండేలా కొనియాడాడు కొనియాడాడు. అనేక కులాలు 6 వేల మతాలు భాషలు ఉన్న మన దేశంలో గత 60 సంవత్సరాలుగా అవసరమైన మార్పులు చేర్పులతో అజరామరంగా కొనసాగడాన్ని బట్టి మన రాజ్యాంగపు గొప్పతనాన్ని దాని నిర్మాత డాక్టర్ అంబేద్కర్ యొక్క ప్రతిభ సామర్థ్యాలను గ్రహించవచ్చును.

ప్రపంచ చరిత్రలో ఒక మోజెష్, ఒక స్పార్టకస్, ఒక భూకర్ టీ వాషింగ్టన్, మార్టిన్ లూథర్ కింగ్, నెల్సన్ మండేలా కన్నా గొప్ప సంఘసంస్కర్తగా ,పీడిత జనం విమోచకుడిగా మానవ చరిత్రలో నిలిచిపోయాడు. భారతదేశంలో స్త్రీ స్వేచ్ఛకు ప్రథమంగా ద్వారాలు తెరిచిన మానవోత్తముడు గౌతమ బుద్ధుడు. ఆయన స్ఫూర్తితోనే డాక్టర్ అంబేద్కర్ స్త్రీ జనోద్ధారణకు నడుము బిగించి పోరాట దిశగా పనిచేశారు. నిఖిల జగతి కీర్తించిన నిష్కలంక దేశభక్తుడు డాక్టర్ అంబేద్కర్ ఆశ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని భారత రాజ్యాంగ హక్కులను ప్రజలందరికీ సంపూర్ణంగా అందాలని గొప్ప గొప్ప చదువులు చదివి విజ్ఞానవంతులుగా ఉన్న శిఖరాలకు ఎదిగి సమాజానికి సంపూర్ణ సహకారాన్ని అందించాలని కోరుకుంటూ జయంతి సందర్భంగా ప్రపంచ దేశ ప్రజలకు శుభాకాంక్షలు.



**వ్యాసకర్త**
**- డా.ఏర్పుల శ్రీనివాస్**
**- రాష్ట్ర ఉపాధ్యక్షులు**
**- ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్**
**తెలంగాణ రాష్ట్ర శాఖ**
**సెల్ నెం:9347472469**

# 'రాజ్యాంగ శిల్పి' భీంరావ్ రాంజీ

దేశ ప్రముఖ న్యాయవాది, విద్యాధికుడు, మేధావి, రాజ్యాంగ శిల్పి, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, కుల నిర్మూలన కృషీవలుడు, సంఘ సంస్కర్త, ఆర్థిక వేత్త, వక్త, ఎడిటర్, మానవ శాస్త్రవేత్త, తత్వవేత్త, రచయిత, దేశ తొలి న్యాయశాఖ మంత్రి(1947-51), అంటరానితనం వ్యతిరేకి అయిన డా: భీంరావ్ రాంజీ అంబేడ్కర్ 14 ఏప్రిల్ 1891న మౌ అనబడే ఊరిలో (నేటి యంపీ రాష్ట్రంలోని సెంట్రల్ ప్రావిన్స్‌లో) రాంజీ మలోజీ సాక్వాల్, భీమాబాయి దంపతులకు 14వ చివరి సంతానంగా జన్మించారు. మరాఠీ నేపథ్యం కలిగిన అస్పృశ్యులుగా పరిగణించబడే మహార్ కులానికి చెందిన అంబేడ్కర్ తండ్రిబ్రిటీష్ ఇండియా ఆర్మీలో సుబేదార్‌గా సేవలు అందించారు. చిన్న వయస్సులోనే అనారోగ్య కారణంగా తల్లి, తొమ్మిది మంది తోబుట్టువులు మృత్యువాత పడగా ఇద్దరు అక్కుల, ఇద్దరు అన్నలు మాత్రమే మిగిలారు. తండ్రి మరో వివాహం చేసుకొన్న తరువాత తమ నివాసాన్ని బొంబాయ్‌కి మార్చారు. తన 15వ ఏటనే అంబెడ్కర్ 9 ఏండ్ల బాలికను వివాహమాడారు. పాఠశాలలో అంటరానితన దురాచారం మూలంగా ఓ మూలన కూర్చోవడం, అందరు తాగే నీళ్ళను సేవించే అవకాశం లేకపోవడం, ఇతర కుల వృత్తి సేవలు అందుబాటులో లేకపోవటంతో కఠోర శ్రమ చేస్తూ విద్యాభ్యాసం కొనసాగించారు. బరోడాలో ఎల్ఫిన్‌స్టోన్ కాలేజీ నుంచి బి. ఏ. (బొంబాయి యూనివర్సిటీ 1912) పూర్తి చేసి బరోడా మహారాజ సంస్థానం నుంచి ఆర్థిక సహాయం పొంది అమెరికా, బ్రిటన్, జర్మనీల్లో ఉన్నత విద్యను కొనసాగించి కొలంబియా యూనివర్సిటీలో ఎం. ఏ.(1915), ఆర్థికశాస్త్రంలో పిహెచ్‌డి (1927), యం యస్‌సి, డి.యస్‌సి(1923 లండన్ యూనివర్సిటీలో) పట్టాలు పొంది 1917లో తన 27వ ఏట స్వదేశం వచ్చి బరోడా పబ్లిక్ సర్వీస్‌లో సేవలు అందించారు. ఉద్యోగంలో కూడాఉన్నత కులాల వివక్షతో అంటరానితనం దురాచార విషవలయంలో చిక్కి పలు అవమానాలు ఎదుర్కొన్నారు. అతి చిన్న వయస్సులో డాక్టరేట్ పట్టా పొందిన అంబేడ్కర్ విగ్రహాలు ప్రపంచంలోనే అత్యధికంగా ఊరు వాడల్లో కనిపించడం ఓ రికార్డుగా నిలుస్తున్నది. అంటరానితనం, అస్పృశ్యత వంటి అమానవీయ దురాచారాలకు వ్యతిరేకంగా నిన్న వర్గాలను చైతన్యపరిచే పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకొని అమలు పరిచారు. రాజకీయ వ్యవస్థలను అవగాహన చేసుకుంటూ సంఘ సంస్కరణల దిశగా కృషి చేయడం, నిమ్న వర్గాల్లో రాజకీయ చైతన్య తీసుకువచ్చే విధంగా సామాజిక సేవలు

http://vaasthavanestham.com
# వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...


# స్థానిక వార్తలు

## నగదు స్వాధీనం చేసుకున్న లోకేశ్వరం పోలీసులు

**వాస్తవ నేస్తం,లోకేశ్వరం:** లోక్ సభ ఎన్నికలు రాష్ట్రంలో మే 13న జరగనున్నాయి. దీంతో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. అధికారులు డబ్బు తరలింపుపై గట్టి నిఘా పెట్టారు. ఎక్కడికక్కడ వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం లొకేశ్వరం మండల కేంద్రంలో పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. రాయపూర్ కండ్లి గ్రామానికి చెందిన నగేష్ ఎలాంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న 90,000 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రాజు తెలిపారు. నగదు స్వాధీనం చేసుకున్న ఫోటో మాత్రం మీడియాకు ఇవ్వలేదు..? దీని వెనుక రహస్యం ఏంటో అని పలువురు చర్చించుకుంటున్నారు.




**అక్రమ మద్యం పట్టివేత..**

లొకేశ్వరం మండలం హద్గాం గ్రామంలోని ఓ కిరాణా దుకాణంలో నిల్వ ఉంచిన మద్యాన్ని శుక్రవారం పోలీసులు స్వాధీనం చేసుకొని యజమానిపై కేసు నమోదు చేశారు. ఎస్ఐ రాజు తెలిపిన వివరాల ప్రకారం నగభూషన్ కిరాణాషాపులో తనిఖీ చేయగా 5, 500 విలువగల 11 లీటర్ల మద్యం లభించినట్లు తెలిపారు. యజమానిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. బెల్టు దుకాణాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## గోదావరిలో స్నానానికి వెళ్లి హార్వెస్టర్ క్లీనర్ మృతి

**వాస్తవ నేస్తం,ఏర్గట్ల:** గోదావరి నదిలో స్నానానికి వెళ్లి హార్వెస్టర్ క్లీనర్ మృతి చెందిన సంఘటన మండలంలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. మండలంలోని గుమ్మిర్యాల్ గోదావరి నదిలో పుష్కర ఘాట్ వద్ద ఈతకు వెళ్లిన లవ్ ప్రీత్ సింగ్(19) శుక్రవారం మృతి చెందినట్లు ఎస్సై మశ్చేందర్ రెడ్డి తెలిపారు. జీవనోపాధి కొరకు హార్వెస్టర్ క్లీనర్ గా గుమ్మిర్యాల్'కు వచ్చిన లవ్ ప్రీత్ సింగ్ గోదావరి నదిలో స్నానానికి వెళ్లగా మృతి చెందినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏస్సై పేర్కొన్నారు.



## మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారికి జరిమానాలు

**వాస్తవ నేస్తం,ఏర్గట్ల:** వాహనాల తనిఖీలో భాగంగా మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డ కోల రాజేశ్ గౌడ్(ఏర్గట్ల), బోదన్కడ్ శ్రీనివాస్(నిర్మల్)కు ఆర్మూర్ కోర్టు రెండు రోజుల జైలు శిక్ష విధించింది. రెండోసారి మద్యం సేవించి పట్టుబడ్డ భూసనవేణి నర్సయ్య(బట్టాపూర్), విజయ్ దేశముఖ్(మెటుపల్లి) కు ఒక్కొక్కరికి రూ. 10వేల జరిమానా విదించినట్లు ఎస్సై మశ్చేందర్ రెడ్డి శుక్రవారం తెలిపారు. వాహనదారులందరూ తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

## కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక



**వాస్తవ నేస్తం,కోటగిరి:** పోతంగల్ మండలము కల్లూరు గ్రామంలో మండల కన్వీనర్ కమలాకర్ రెడ్డి,మండల ఆధ్యక్షులు పుష్పల శంకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడిగా మంటిగా హన్మంత్ రావ్ పటేల్, ఉపాధ్యక్షులు కర్రోల్ల సాయిలు, నాభి, చిన్న పీరుగౌండ,జనరల్ సెక్రెటరి అంకిపల్లి బ్రహ్మారెడ్డి,జాయింట్ సెక్రెటరీ రాంపురం సంజీవ్ రెడ్డి, క్యాషియర్ పాశం సాయిలు,బూత్ కన్వీనర్ పాశం సంజీవ్,మీడియా కన్వీనర్ వడ్ల నరేష్,కార్యవర్గ సభ్యులు వడ్ల సాయిలు, అక్కమ్మ సాయిలు,కల్లాలి మల్లప్ప,నడ్పి మల్లుగౌండ,భూత్కార్ శంకర్,మేదరి సాయిలు, గొల్ల గంగారంలను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పుష్పల శంకర్,గందపు పవన్ కుమార్,హన్మంత్ రావు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మన్సుర్,రాంరెడ్డి, శ్రవణ్,సచిన్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ స్వాములకు మహాబీక్ష

**వాస్తవ నేస్తం,కోటగిరి:** పోతంగల్ మండలొని కల్లూరు గ్రామంలో హనుమాన్ స్వాములు మండల బిక్ష ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలో మండలొని అన్ని గ్రామాల స్వాములు పాల్గొని గ్రామములొని అన్నివిధులలలొ పల్లకి సేవలో హనుమాన్ శోభయాత్ర అంగరంగా వైబవంగా ఆడపడుచుల మంగళ హారుతులతో ఊరంతా భక్తి శ్రద్దాలతో నిర్వహించారు. అనంతరం హనుమాన్ మందిరం వద్ద పూజ కార్యక్రమం నిర్వహించి స్వాములకు బిక్ష ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి అంజన్న,మోహన్ స్వామి, సంతోష్ స్వామి,అనిల్ స్వామి,హన్మాండ్లు స్వామి,రాము స్వామి,గంగు స్వామి,శ్రీను స్వామి,ప్రవీణ్ స్వామి,అజయ్ స్వామి,హరీష్ స్వామి,మహేష్ స్వామి,కృష్ణ స్వామి,కన్నయ్య స్వామి, సాయిలు స్వామి హనుమాన్ స్వాములు గ్రామపెద్దలు,యుకులు తదితరులు పాల్గొన్నరు.



# మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తం

### - కేసీఆర్, హరీష్ రావు లకు కాంగ్రెస్ సత్తా చూపిస్తాం
### - నీలం మధును గెలిపించి సంబరాలు చేసుకునేందుకు సిద్ధంగా ఉండాలి
### - మంత్రి కొండా సురేఖ





**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** మాజీ ప్రధాని ఇందిరా గాంధీ గెలిచిన మెదక్ గడ్డపై తిరిగి కాంగ్రెస్ జెండాను ఎగురవేయబోతున్నాం అని అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ, మెదక్ పార్లమెంట్ ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ అన్నారు. మెదక్ పార్లమెంట్ ఎన్నికల ప్రచార రథాలను పటాన్ చెరు మండలం రుద్రారం గణేష్ దేవస్థానం వద్ద మంత్రి కొండా సురేఖ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ... ఈ మెదక్ పార్లమెంట్ సెగ్మెంట్ ను కాంగ్రెస్ పార్టీ ఛాలెంజ్ గా తీసుకున్నదని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్, హరీష్ రావు ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి ఈ మెదక్ సెగ్మెంట్ లో ఈ ఎన్నికల ద్వారా కాంగ్రెస్ సత్తాను చూపించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఆరుగ్యారెంటీ పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్లేందుకు కార్యకర్తలు కష్టపడాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ పటిష్టంగా ఉంది అని ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పని చేసి నిరూపించాలి అని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో నమ్మకంతో మెదక్ ఎంపీ అభ్యర్థిని గెలిపించే బాధ్యతను తనకు అప్పగించారని తెలిపారు. ఎంపీ ప్రాతినిధ్యం తప్పనిసరని, ఎంపీ అభ్యర్థి నీలం మధును భారీ మెజారిటీతో గెలిపించుకోబోతున్నాం అని అన్నారు. మెదక్ లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ముందుకు సాగి, అభ్యర్థి నీలం మధును గెలుపునకు కృషి చేయాలన్నారు. రేపటి నుండి ప్రచారం ముమ్మరం కానుందని, ఎన్నికలలో విజయకేతనం ఎగురవేసి, సంబురాలు జరుపుకునేందుకు సిద్ధంగా ఉండాలని మంత్రి సురేఖ కార్యకర్తలకు సూచించారు. ఈ ఎంపీ ఎన్నికలలో మెదక్ పార్లమెంటు పరిధిలో బిఆర్ఎస్ కాంగ్రెస్కు మధ్య పోటీ ఉంటుందని, ఇంకో పార్టీ పేరు కూడా తీయవద్దని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. ఎమోషన్లకు పోయి ఆ పార్టీ వ్యక్తిని గిల్ల వద్దని కార్యకర్తలకు సూచించారు. బీసీ బిడ్డ నీలం మధు ముదిరాజ్ కు కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇచ్చిందని, అతని గెలుపు ఎంతో అవసరమని అన్నారు. ఇందుకోసం కార్యకర్తలంతా కలిసికట్టుగా పనిచేయాలని పేర్కొన్నారు. మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అడ్డా అని మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు అన్నారు. కాంగ్రెస్ పార్టీలో బీసీకి అరుదైన అవకాశం దక్కిందని, మిగతా అభ్యర్థులు ఇద్దరు కూడా అగ్రవర్ణ కులాలకు చెందిన వారేనని పేర్కొన్నారు. ఇందిరా ప్రాతినిధ్యం వహించినటువంటి ఈ మెదక్ సీటుపై కాంగ్రెస్ జెండా ఎగరేసేంతవరకు నిద్రపోయేది లేదన్నారు. ఊహించని విధంగా భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని మైనంపల్లి హనుమంతరావు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ పటాన్చెరు అసెంబ్లీ ఇంచార్జ్ శ్యామ్ గౌడ్, పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గ ఇంచార్జ్ లు, జిల్లా కాంగ్రెస్, బ్లాక్ కాంగ్రెస్, మునిసిపల్, పట్టణ, పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచార రథాల ప్రారంభం

### జెండా ఊపి ప్రచార రథాలను ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ

**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా ప్రచార రథాల ప్రారంభోత్సవ కార్యక్రమం పటాన్ చెరు మండలం రుద్రారం గణేష్ గడ్డ దేవాలయం వద్ద శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి, మెదక్ పార్లమెంట్ ఇన్చార్జి కొండా సురేఖ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్, టీపీసీసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, సంగారెడ్డి డిసిసి ప్రెసిడెంట్ నిర్మల, మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు లతో కలిసి జెండా ఊపి ప్రచార రహదాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఎలక్షన్స్ పటాన్చెరు కోఆర్డినేటర్ శ్యామ్ గౌడ్, దేవస్థాన కమిటీ చైర్మన్ వెంకన్న, పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గ ఇంచార్జ్ లు, జిల్లా కాంగ్రెస్, బ్లాక్ కాంగ్రెస్, మునిసిపల్, పట్టణ, పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.




**దేవస్థానంలో ప్రత్యేక పూజలు..**

ప్రచార రథ ప్రారంభోత్సవానికి విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్, టీపీసీసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, సంగారెడ్డి డిసిసి ప్రెసిడెంట్ నిర్మల జగ్గారెడ్డి, మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు గణేష్ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ చైర్మన్ వెంకన్న, సభ్యులతో కలిసి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్, పీసీసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, సంగారెడ్డి డిసిసి ప్రెసిడెంట్ నిర్మల, మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు లకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, సన్నాయి మేళాలతో దేవస్థానంలోకి ఆహ్వానించారు. వేద పండితులతో ప్రత్యేక పూజలు నిర్వహించి, దేవస్థానం కమిటీ శాలువాలతో నేతలను సన్మానించారు.

# పూసపల్లి కుట్ర కేసు ఎత్తివేయాలి

### - సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డిమాండ్

**వాస్తవ నేస్తం,బోనకల్:** సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో పూసపల్లి కుట్ర కేసు ఎత్తివేయాలని లక్ష్మీపురం గ్రామంలో పోస్టర్ ఆవిష్కరణ జరిగింది ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా నాయకులు గిరి మాట్లాడుతూ. తెలంగాణలో కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం మొట్టమొదటిసారిగా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకత్వం 24 మంది పై కుట్ర దేశద్రోహం కేసు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజా పాలన అందిస్తామని స్వేచ్ఛాయుత వాతావరణం కల్పిస్తామని ఎన్నికల ముందు చేసిన వాగ్దానం మరిచి తమ వర్గ స్వభావం మారదని నిరూపించుకుంది ప్రజలకు ఇచ్చిన హామీలు పై దృష్టి పెట్టకుండా ప్రజా ఉద్యమాలపై నిర్బంధ ఖండను ప్రయోగిస్తుందని గత పాలకుల పాతదారిలోనే నడుస్తుందని ఆయన విమర్శించారు తెలంగాణ రాష్ట్రంలో నమోదైన ఉ పా కేసులు అన్నిటిని రద్దు చేయాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెచ్చిన పబ్లిక్ సెక్యూరిటీ యాక్ట్ 1992 ని రాష్ట్రంలో ఎత్తివేయాలని ప్రజల ఆకాంక్షలు అనుగుణంగా ప్రజా పాలన కొనసాగించాలని ఏజెన్సీ గ్రామాల్లో గాలింపు నిత్యం జరుగుతున్న కూబింగు చర్యలు నిలిపేయాలని డిమాండ్ చేశారు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీని ప్రజల్లో బదనాం చేసే విధంగా కొందరు అధికారులు పనిగట్టుకొని నిషేధ పార్టీగా ప్రచారం చేయటాన్ని ఖండిస్తున్నాం గత 55 సంవత్సరాలుగా ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తున్న పార్టీ పై కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారు గత నెల రోజుల నుంచి తెలంగాణ సరిహద్దు ప్రాంతాలలో తీవ్ర నిర్బంధం కొనసాగుతుందని బూటకపు ఎన్కౌంటర్లు జరుగుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయి వాటిపై న్యాయ విచారణజరిపించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక చర్యలు మానుకోవాలని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల ప్రజల్లో విభజన కు దారిదిస్తుందని దానివల్ల దేశ ప్రజలు తీవ్రంగా నష్టపోతారని విభజన రాజకీయాలను మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు పెద్దప్రోలు వెంకటేశ్వర్లు పి వై ఎల్ జిల్లా నాయకులు పులుసు రవి గోవిందరావు మరియు గోపి సన్నీ బన్నీ నాగేంద్రమ్మ కృష్ణవేణి జానకమ్మ తదితరులు పాల్గొన్నారు.




# గుండె జబ్బులు జయించాలంటే ఈ పనులు చేయాల్సిందే..!



ఈ మధ్యకాలంలో వయసుతో సంబంధం లేకుండా చాలామంది గుండె జబ్బులతో బాధపడుతున్నారు.. అయితే ఈ సమస్య ఒకప్పుడు వయసు పెరిగిన వారిలో మాత్రమే కనిపించేది కానీ ఇప్పుడు పాతికేళ్లు కూడా నిండని వారిలో కనిపిస్తూ అందరిని భయభ్రాంతులకు గురిచేస్తోంది..మరి గుండె సంబంధిత సమస్యల ద్వారా అకాల మరణం పొందుతున్న వారి సంఖ్య కూడా పెరిగిపోతోందని చెప్పవచ్చు. అయితే చాలా వరకు గుండె సమస్యలకు కారణం.. మారుతున్న జీవనశైలి.. తీసుకుంటున్న ఆహారంలో మార్పులే అని నిపుణులు చెబుతున్నారు. మరి ప్రతిరోజు ఈ పనులు చేస్తే మాత్రం గుండె జబ్బులను జయించవచ్చు అని కూడా నిపుణులు సూచిస్తున్నారు. ఇకపోతే శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరగడంతో పాటు వ్యాయామం తగ్గడం వంటి కారణాలవల్ల గుండెపోటు వస్తుందని.. రోజు రోజుకి పెరుగుతున్న గుండె సమస్యల నుంచి బయట పడాలంటే జీవనశైలి లో కచ్చితంగా కొన్నిరకాల మార్పులు చేసుకోవాలని నిపుణులు సైతం సూచిస్తున్నారు.. ఇక రోజువారి జీవితంలో మూడు రకాల పనులు చేస్తే గుండె సమస్యలు వచ్చే ప్రమాదం నుంచి బయట పడవచ్చుట..అవేమిటంటే గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో నడక కీలకపాత్ర పోషిస్తుంది. కాబట్టి రోజులో కనీసం 30 నిమిషాలు వేగంగా నడవాలని.. వేగంగా నడవడం వల్ల కండరాలు బలంగా మారడమే కాకుండా గుండె రక్తాన్ని పంపు చేసే సామర్థ్యం కూడా పెరుగుతుందని సమాచారం.. అలాగే ప్రతిరోజు సూర్య నమస్కారాలను చేయడం అలవాటుగా మార్చుకోవాలని సూచిస్తున్నారు.. యోగాలో ఒక భాగం అయిన సూర్య నమస్కారం వల్ల మొత్తం 12 రకాల వ్యాయామాలు చేసినట్లు అవుతుంది.. ఉదయాన్నే మీరు కనీసం 20 నిమిషాలు ఈ ఆసనాలు వేయడానికి కేటాయిస్తే.. ఖచ్చితంగా గుండె, ఊపిరితిత్తులు బలోపేతం అయి గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి.. గుండె జబ్బులు రాకుండా ఉండాలి అంటే సైకిల్ తొక్కడాన్ని అలవాటుగా చేసుకోవాలి. వారంలో నాలుగు నుంచి ఐదు రోజులైనా కనీసం రోజుకు 30 నిమిషాల పాటు సైకిల్ తొక్కడం అలవాటు చేసుకుంటే గుండె సంబంధిత సమస్యలు దూరం అవుతాయి.

# పాలకూరతో ఆరోగ్యం.. రోజూ తింటే జరిగేది ఇదే!

ఆకు కూరలు అంటే చాలా మందికి ఇష్టం ఉంటుంది. ముఖ్యంగా చాలా మంది పాలకూరను ఎంతో ఇష్టంగా తింటుంటారు. ఎందుకంటే దీనిలో పోషకాలు ఎక్కువగా ఉంటాయి.పాలకూరలో విటమిన్ ఏ, సి,కె తో పాటు ఐరన్ , మెగ్నీషియం, పొటాషియం ఉన్నాయి. అందు వలన దీనిని క్రమం తప్పకుండా తినడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంట. అవి ఏంటో ఇప్పుడు చూద్దాం. పాల కూరను ప్రతి రోజూ మన ఆహారంలో చేర్చుకోవడం వలన జీర్ణవ్యవస్థ మెరుగు పడటమే కాకుండా మలబద్ధకం సమస్య నుంచి బయటపడుతాము. అలాగే ప్రతిరోజు పాలకూరను క్రమం తప్పకుండా తినడం ద్వారా కిడ్నీ సమస్యలు దరి చేరవు. పాలకూరలో ఐరన్ చాలా ఎక్కువగా ఉంటుంది. అందువలన ఈ సమస్యతో బాధపడే వారు ప్రతి రోజూ పాల కూరను తినడం వలన ఐరన్ లోపం రాకుండా చూసుకోవచ్చు.అంతే కాకుండా పాలకూర రక్తపోటును నియంత్రించి గుండె జబ్బులను రాకుండా ఆపుతుంది. పాలకూరలో ఉండే విటమిన్ కె ఎముకల ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరుస్తుంది. చర్మం నిగారింపులో కూడా పాలకూర ముఖ్య పాత్రపోషిస్తుంది.




# ఈ విషయాల గురించి డాక్టర్లు పేషెంట్లతో అసలు చెప్పరట..



ఆరోగ్యం పాడైతే వెంటనే డాక్టర్ వద్దకు వెళ్తుంటారు. వారు కూడా వ్యాధికి సంబంధించిన మందులు ఇస్తారు. అయితే చాలా మంది డాక్టర్లు మంచి ఆహారం తీసుకోండి అని సలహా ఇస్తారు. కానీ ఎలాంటి ఆహారం తీసుకోవాలి? ఎప్పుడు తీసుకోవాలి అంటూ కొన్ని విషయాల గురించి విడమర్చి చెప్పరు. అయితే కొన్ని విషయాలను పేషెంట్లకు డాక్టర్లు అసలు చెప్పరట. మరి ఆ విషయాలు ఏంటో తెలుసుకోండి. కొన్ని వ్యాధులకు మందులు మాత్రమే పరిష్కారం కాదట.. మందులు వేసుకున్నా ఆహారం కూడా సరిగ్గా తీసుకోవాలట. లేదంటే ఫలితం ఉండదు అని తెలుస్తుంది. షుగర్, పీసీఓఎస్, థైరాయిడ్, ఉదర సంబంధిత వ్యాధులతో బాధపడేవారికి మందులతో పాటు ఆహారం ముఖ్యం. ఆ వ్యాధులకు కారణమయ్యే ఆహారాలను అసలు ముట్టుకోవద్దట.ఒకరికి విషం, మరొకరికి ఔషధం.. సన్నగా, ఎముకలు బయటకు కనిపించే శరీరం అంటే ఎక్టోమార్ఫ్ గల వారు ఎక్కువ పిండి పదార్థాలు, తక్కువ ప్రోటీన్లు ఉండే ఆహారం తీసుకోవాలి. తియ్యటి, పుల్లటి, ఉప్పు, మంచి కొవ్వులు ఉన్న ఆహారం తీసుకోవచ్చు. శరీరాన్ని బట్టి ఆహార అలవాట్లు ఉండాలట. ఎండోమార్ఫ్ అంటే స్థూలకాయం, కొవ్వు ఉండే శరీరం గల వారు తక్కువ పిండిపదార్థాలు, ప్రోటీన్లు ఉన్న ఆహారం తీసుకోవాట. మందులు బలమైనవే. కానీ వాటిని ఎంత కాలం వాడతారు, ఏ ఔషధాలతో కలిపి తీసుకుంటున్నారు? అనే విషయాలను బట్టి మంచి చెడులు ఉంటాయట. చాలా మందుల మీద ఎక్కువ కాలం వాడితే కాలేయానికి హానీ అని రాసి మరీ ఉంటుంది. పారాసిటామల్ వల్ల, గర్భనిరోధక మాత్రల వల్ల కొన్ని దుష్ప్రభావాలు కలుగుతాయి. అందుకే డాక్టర్ ను ఈ విషయం అడిగి తెలుసుకోవడం ముఖ్యం. మందులు వాడుతున్నప్పుడు ముఖ్యంగా ఆల్కహాల్, స్మోకింగ్ మానేయాలి. దీని వల్ల సమస్యలు మరింత పెరుగుతాయి. సో డాక్టర్లు చెప్పని ఈ విషయాల గురించి మీరే అవగాహన పెంచుకోవాలి.

# సమ్మర్ స్పెషల్ సీమచింతకాయలు..



సీమచింతతో ఆరోగ్య ప్రయోజనాలు అనేకం ఉన్నాయి. ముఖ్యంగా బరువు తగ్గాలనుకునేవారికి మంచి ప్రత్యామ్నాయం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. విటమిన్-సి సమృద్ధిగా ఉన్నందువల్ల సీమ చింతకాయ తింటే శరీరానికి అవసరమైన రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడుతుంది. ఇందులో విటమిన్, ఎ, బి, సిలతో పాటు మెగ్నీషియం, ఐరన్ ఇంకా ఇతర పోషకాలు పుష్కలంగా వుంటాయి. సీమ చింతలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. విటమిన్- సి, ఎ, పొటాషియం, ఐరన్ లాంటి అనేకానేక విటమిన్లు, మినరల్స్ ఇందులో ఉన్నాయి. ఇందులోని డైటరీ ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. జ్ఞాపకశక్తిని పెంచి, ఏకాగ్రతను కలిగించే గుణం వీటిలో వున్నాయి.చీమ చింతకాయలను మధుమేహులు కూడా తగు మోతాదులో తింటే ఏమి కాదంటున్నారు నిపుణులు. సీమ చింతకాయలలో గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువ. కాబట్టి, రక్తంలో చక్కెర స్థాయులను త్వరగా పెంచదు. అలా డయాబెటిస్ ఉన్నవారికీ సీమచింత మంచి ఆహారమే. బరువు తగ్గాలనుకునేవారికి చీమచింతకాయలు మంచి ఆహారం అంటున్నారు. చీమచింతలో క్యాల్షియం నిల్వలున్న కారణంగా ఎముక బలానికి ఉపయోగపడతాయి. మానసిక ఒత్తిడితో బాధపడేవారికి చీమ చింతకాయలు ఔషధంలా పనిచేస్తాయి. మోతాదుకి మించి వీటిని తింటే జీర్ణ సమస్యలు తలెత్తవచ్చు. సీమ చింతకాయలో విటమిన్-ఎ ఉంటుంది. దీంతో కంటిచూపు మెరుగ్గా ఉండేలా చూస్తుంది. కేలరీలు తక్కువ, ఫైబర్ ఎక్కువ. అలా బరువు తగ్గాలనుకునేవారికి సీమచింత మంచి ప్రత్యామ్నాయం. గర్భిణీలు, బాలింతలు వీటిని తినకుండా వుండటమే మంచిదని చెబుతున్నారు. వగరుగా వుండే చీమచింతకాయలు తింటే గొంతు పట్టుకుంటుంది కనుక వాటిని తినకూడదని చెబుతున్నారు.

# లవంగాలు తింటున్నారా!



లవంగాలు తినడం చాలా మందికి అలవాటు. ఏదైనా తిన్న వెంటనే మౌత్ ఫ్రెషనర్‌గా కూడా చాలా మంది లవంగాలు తింటుంటారు. కొందరు ఆరోగ్యానికి మంచిదని తింటారు.అయితే లవంగాలు ఆరోగ్యానికి మంచిదే అయినా.. ఈ తప్పులు చేయొద్దని అంటున్నారు ఆరోగ్య నిపుణులు.. అవేంటో తెలుసుకుందాం. ఇక లవంగాలు తినడం వలన లైంగిక సామర్థ్యం పెరుగుతుందని ఆరోగ్య నిపుణలు పేర్కొంటారు. అంటు వ్యాధులు, కాలేయ సమస్య రక్తంలో చక్కెర నియంత్రణకు లవంగం చాలా మంచిది అంటారు. లవంగాలు వేడిచేస్తాయనే ఉద్దేశంతో రోజూ వాడం. మసాలా కర్రీలు వండుకునేప్పుడు వాడుతుంటాం. కానీ లవంగాల్లో బయోయాక్టివ్ గుణాలున్నాయి. అందువల్ల వీటిని రోజు వాడాలని సూచిస్తారు. లవంగాల్లో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఫ్లేవనాయిడ్స్, ఫెనోలిక్ గుణాలు ఉంటాయి. సీ విటమిన్ కూడా ఉంటుంది. ఇవి మన శరీరంలోని విష వ్యర్థాలు తిలగిస్తాయి. ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకుంటాయి. లవంగాల్లో యూజెనాల్ అనే తైలం ఉంటుంది. ఇది శరీరంలోని వేడిని తగ్గిస్తుంది. కీళ్ల నొప్పులతో బాధపడేవారు రెగ్యులర్‌గా లవంగాలు వాడడం వలన ఉపశమనం కలుగుతుంది. పేస్టుల తయారీలో లవంగాలను వాడడం యాడ్స్‌లో చూస్తుంటాం. యూజెనాల్ తైలం యాంటిసెప్టిక్‌లా పనిచేసి చిగుళ్లను కాపాడుతుంది. నోట్లోని రకరకాల సమస్యలను పోగొడుతుంది. హానికర బ్యాక్టీరియాను చంపేస్తుంది. మన పొట్టలోపల అంతా క్లీన్ చేస్తాయి. జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. గ్యాస్, పొట్ట ఉబ్బరం, అజీర్తిని తగ్గిస్తాయి. జీర్ణరసాలు ఊరేలా చేస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిని తగ్గించడంలో లవంగాలు పనిచేస్తాయి. ఇన్సులిన్ ఉత్పత్తిని పెంచుతాయి. అని కూడా అంటారు. టైప్-2 డయాబెటిస్ రాకుండా లవంగాలు పనిచేస్తాయి. లవంగాల్లో యూజెనాల్ అయిల్ బ్రెయిన్ కణాలకు టెన్షన్ తగ్గిస్తాయి. బ్రెయిన్ హీట్ ఎక్కకుండా చేస్తాయి. నాడీ సంబంధ సమస్యలు రాకుండా కాపాడతాయి. గర్భిణులు, చిన్నారులు లవంగాలు తినకపోవడం చాలా మంచింది. లేదంటే సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయి.గ్యాస్ ట్రబుల్ సమస్య ఉన్నవారు డాక్టర్ సూచన మేరకు లవంగాలు వాడుకోవాలి. లేదంటే సమస్య తీవ్రం అవుతుంది.రక్తస్రావం అయ్యే అవకాశం ఉన్నవారు కూడా లవంగాలను తినకూడదు. లివర్ సమస్యలు ఉన్నవారు కూడా లవంగాలు తినకూడదు.లవంగాలు రోజూ తినడం మంచిదే అయినా అతిగా తింటే లేనిపోని సమస్యలు వస్తాయి. కాబట్టి లవంగాలు తినే విషయంలో జాగ్రత్తలు అవసరం.

# స్థానిక వార్తలు

## నూతన ఓటర్లుగా నమోదు గడువు ఈ నెల 14 వరకే..

**– కలెక్టర్ క్రాంతి వల్లూరు**



**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** 18 సంవత్సారాలు నిండిన ప్రతీ ఒక్కరు ఈ నెల 14వ తేది లోగా ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14వ తేది వరకు ఓటరుగా నమోదుకు ఇంకా రెండు రోజులే సమయం ఉన్నందున అర్హులైన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఏప్రిల్ 1 వ తేది వరకు 18 సంవత్సరాలు నిండిన యువతి యువకుల ఫారం -6 ను,నింపి సంబంధిత బూత్ లెవెల్ అధికారులకు కొత్తగా ఓటర్ నమోదు కొరకు ఇవ్వాల్సిందిగా, అంతేకాకుండా అన్లైన్ దరఖాస్తు యాప్'లో ఆధార్ కార్డు లేదా ఎస్ఎస్సి మార్కు మెమో ఆధారంగా కొత్త ఓటర్ల కొరకు నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఓటరుగా నమోదైన ప్రతి ఒక్కరూ జరగబోవు పార్లమెంట్ ఎన్నికలలో తప్పకుండా పాల్గొని తమ ఓటును తమ కుటుంబ సభ్యులు ఓటును వినియోగంచుకోవాలని తెలిపారు. నూతన ఓటర్లు గా జిల్లాలోని 18 సంవత్సరాలు నిండిన యువతీయువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని , ప్రతి ఒక్కరూ భాధ్యతగా, నిజాయితీగా, నిర్భయంగా ఓటు వేయాలని, పోలింగ్ శాతన్ని పెంచాలని కోరారు. ఓటరు జాబితా లో ఓటు ఉన్నది లేనిది పరిశీలించుకొని , లేని పక్షంలో ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వారు, ఇప్పటి వరకు ఓటరుగా నమోదు చేసుకోని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

## దుమ్మురేపిన బిర్యానీల ఆర్డర్లు

**హైదరాబాద్ :** బిర్యానీ దేశ వ్యాప్తంగా ఫేమస్. ప్రాంతాలను బట్టి అక్కడి సంప్రదాయ వెరైటీ రెసిపీలు ఉండొచ్చు. కానీ, బిర్యానీ మాత్రం ప్రాంతాలతో సంబంధం లేకుండా ఆల్ టైం అందరి ఫేవరేట్ డిష్ గా కొనసాగుతోంది. చికెన్ బిర్యానీ, మటన్ బిర్యానీలకు ఉండే డిమాండ్ గురించి అయితే ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇక రంజాన్ మాసం వంటి సమయాల్లో ఆ బిర్యానీలకు ఉండే డిమాండ్ అమాంతం పెరిగిపోతుం టుంది. ప్రతి సంవత్సరం ఇదే జరుగుతుంది. ఈసారి కూడా బిర్యానీలను జనం ఎంతగా ఇష్టపడ్డారో తెలిపే డేటాను ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీ విడుదల చేసింది.మామూలు రోజులతో పోల్చితే రంజాన్ మాసంలో బిర్యానీల ఆర్డర్ లు దాదాపు 15 శాతం పెరిగినట్లుగా స్విగ్గీ సంస్థ ప్రకటించింది. మార్చి 12 నుంచి ఏప్రిల్ 8 వరకూ దేశ వ్యాప్తంగా వచ్చిన బిర్యానీ ఆర్డర్ ల డేటాను స్విగ్గీ తాజాగా ప్రకటించింది. మరోవైపు, రంజాన్ మాసంలో సాంప్రదాయ వంటకాలైన హలీమ్, సమోసా లాంటి ఆర్డర్లు కూడా భారీగానే ఉన్నాయని ఆ డేటా వెల్లడించింది. దేశ వ్యాప్తంగా బిర్యానీ ఆర్డర్లలో హైదరాబాద్ టాప్ ప్లేస్ లో ఉండగా.. 5.3 లక్షల ప్లేట్ల హలీమ్ ఆర్డర్లు ఇక్కడి నుంచి వచ్చాయని స్విగ్గీ ఓ ప్రకటనలో తెలిపింది.స్విగ్గీ ప్రకటించిన వివరాల ప్రకారం.. రంజాన్ నెలలో సాయంత్రం 5.30 నుంచి 7 గంటల మధ్య ఇఫ్తార్ ఆర్డర్లు 34 శాతం పెరిగాయి. దేశ వ్యాప్తంగా రంజాన్ నెలలో సాంప్రదాయ వంటకాల ఆర్డర్లు చెప్పుకోదగ్గరీతిలో పెరిగాయి. ఫిర్ని వంటకం ఆర్డర్లు ఏకంగా 80.97 శాతం పెరిగాయి. మాల్పువా ఆర్డర్లు 79.09 శాతం, ఫాలూదా 57.93 శాతం, ఖర్జూరాలు 48.40 శాతం పెరిగాయి. రంజాన్ పండుగ ఈ నెల రోజుల్లో దేశవ్యాప్తంగా ఏకంగా 60 లక్షల పేట్ల బిర్యానీ ఆర్డర్లను తాము డెలివరీ చేసినట్లు స్విగ్గీ తెలిపింది. మిగతా నెలలతో పోలిస్తే రంజాన్ నెలలో బిర్యానీ ఆర్డర్లు 15 శాతం పెరిగాయని పేర్కొంది. ఇఫ్తార్ సమయంలో చేసుకొనే ఆర్డర్లలో చికెన్ బిర్యానీ, మటన్ హలీమ్, సమోసా, ఫలుదా, ఖీర్లు టాప్ ప్లేస్లో ఉన్నట్లు చెప్పింది. హలీమ్ ఆర్డర్లలో ఏకంగా 1454.88 శాతం పెరుగుదల నమోదైందని స్విగ్గీ వెల్లడించింది.

## కొప్పుల ఈశ్వర్ వాకింగ్ ప్రచారం

**పెద్దపల్లి :** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో వాకర్స్ తో కలిసి వాకింగ్ చేస్తూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు భారత రాష్ట్ర సమితి పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్. ఉదయాన్నే కళాశాల మైదానానికి చేరుకున్న అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తో కలిసి వాకర్స్ ఓట్లను అభ్యర్థించారు. అనంతరం ఓటర్స్ తో కలిసి అల్పాహారాన్ని సేవించారు.

ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.... పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థులుగా గతంలో మన ఏరియా కు సంబంధించిన వారు ఉండేవారు కాదని, స్థానికుడైన తనకు మద్దతు తెలపాలని కోరుతున్నామని అన్నారు. గతంలో సింగరేణి నాయకుడిగా మంత్రిగా ఈ ప్రాంతంలో సేవ చేసే అవకాశం కలిగించారాని, ప్రస్తుతం ఎంపీ అభ్యర్థిగా భారత రాష్ట్ర తరపున పోటీ చేయడం జరుగుతుందని, తనకు ఒక అవకాశం ఇచ్చి గెలిపించాలని ఫోటోలను అభ్యర్థించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు వాకర్ అసోసియేషన్ సభ్యులు ఉన్నారు.

## కాసులు కురిపిస్తున్న పెనాల్టీలు

**ముంబై :** దూర ప్రయాణం చేయాలంటే చాలామంది నేటికీ రైళ్లకే ఓటు వేస్తారు. రైల్వే శాఖ కూడా అధునాతన సౌకర్యాలు అందుబాటులోకి తీసుకొచ్చింది కాబట్టి చాలామంది అందులోనే వెళ్ళడానికి సుముఖత వ్యక్తం చేస్తారు. ఇక ఇటీవల వందే భారత్ రైళ్లను రైల్వే శాఖ అందుబాటులోకి తీసుకురావడంతో చాలామంది దూర ప్రయాణాలకు వాటికే ఓటు వేస్తున్నారు. అయితే ఈ ప్రయాణాలకు సంబంధించి కొంతమంది టికెట్లు కొనుగోలు చేయరు. టీసీలకు దొరకకుండా బోగిల వెంట బోగీలు మారుతుంటారు. వీరిని అన్నిసార్లు పట్టుకోవడం కుదరకపోయినప్పటికీ.. కొన్నిసార్లు మాత్రం టీసీలు పట్టుకుంటారు. అపరాధ రుసుం విధిస్తారు. ముక్కు పిండి ఫైన్ వసూలు చేస్తారు. కొన్నిసార్లు జైలు శిక్ష కూడా విధిస్తారు. అయినప్పటికీ కొంతమంది టికెట్ లేకుండానే రైలు ప్రయాణం సాగిస్తారు.వాస్తవానికి మన రైల్వే వ్యవస్థ ప్రపంచంలోనే నాలుగవ అతిపెద్దది. రోజుకు లక్షల్లోనే ప్రయాణికులు రైళ్ల ద్వారా ఇతర ప్రాంతాలకు వెళ్తుంటారు. రైల్వే చార్జీలు కూడా సామాన్లకు అందుబాటులోనే ఉంటాయి. అయితే ఈ రైళ్లల్లో కొన్ని నిబంధనలు ఉంటాయి. వాటిని ఉల్లంఘిస్తే రైల్వే శాఖ కేసులు పెడుతుంది. జరిమానాలు విధిస్తుంది. అయితే ఈ రైళ్లల్లో ప్రయాణించేవాళ్లు కచ్చితంగా టికెట్ కొనుగోలు చేయాలి. టికెట్ లేకుండా ప్రయాణం చేస్తే రైల్వే శాఖ ఊరుకోదు. టికెట్ లేకుండా ప్రయాణం చేసినట్టు దొరికిపోతే అపరాధ రుసుం విధిస్తుంది. ఇలా ప్రయాణికుల నుంచి ఒక సంవత్సరంలో రైల్వే శాఖ 173.89 కోట్లు జరిమానాగా వసూలు చేసింది. పశ్చిమ రైల్వే విభాగం ఏప్రిల్ 2023 నుంచి మార్చి 2024 వరకు పలు రైళ్లల్లో టీసీ ల ద్వారా చెకింగ్ నిర్వహించింది. ఇలా చేయగా రైల్వే శాఖకు 173.89 కోట్లు వసూలయ్యాయి. ఇందులో ముంబై ప్రాంతం నుంచే 46.90 కోట్లు ఫైన్ రూపంలో వచ్చాయి.ఇక గత మార్చి నెలలో 16.77 కోట్ల పెనాల్టీని రైల్వే శాఖ వసూలు చేసింది.. ఏసీ బోగీల్లో అనధికార ప్రయాణాలను నిలిపి వేసేందుకు రైల్వే అధికారులు చెకింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ప్రయాణికుల నుంచి ఫిర్యాదులు రావడంతో అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. గత ఏడాది ఏప్రిల్ నెల నుంచి ఈ ఏడాది మార్చి వరకు సుమారు 60 వేల మంది ప్రయాణికులు టికెట్ లేకుండా ప్రయాణం చేసినట్టు గుర్తించారు. వారి నుంచి జరిమానా వసూలు చేశారు. ఇంకా కొంతమందిని జైళ్లకు కూడా పంపించారు. అయితే గత ఏడాదితో పోలిస్తే.. ఈ ఏడాది మార్చి వరకు రైల్వే అధికారుల చెకింగ్ లో 25% కంటే ఎక్కువ మంది ప్రయాణికులు టికెట్ లేకుండా రైళ్లల్లో ప్రయాణించారు. అధికారులు ఆ స్థాయిలో తనిఖీలు చేస్తున్నప్పటికీ అనధికార ప్రయాణాలు చేసే వారి సంఖ్య తగ్గడం లేదన్నమాట.

# ఆ ఆరింటిపై గులాబీ గురి

**హైదరాబాద్ :** పార్లమెంట్ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటోంది బీఆర్ఎస్ పార్టీ. 17 ఎంపీ సీట్లలో ఆరు స్థానాలపై మాత్రం గులాబీ పార్టీ స్పెషల్ ఫోకస్ పెట్టింది. గులాబీ పార్టీని వీడి జాతీయ పార్టీల నుంచి పోటీ చేస్తున్న నేతల నియోజకవర్గాలను బీఆర్ఎస్ టార్గెట్ చేస్తోంది.చేవెళ్ల నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న గడ్డం రంజిత్ రెడ్డి బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీగా ఉండి కాంగ్రెస్లో చేరారు. ఈ ఎన్నికల్లో ఆయన హస్తం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఈ సెగ్మెంట్పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రత్యేక దృష్టి పెట్టారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని నేతలతో వరుస సమీక్షలు నిర్వహిస్తూ పార్టీ గెలుపుకోసం వ్యూహాలు రచిస్తున్నారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డికి చేవెళ్ల పార్లమెంట్ సెగ్మెంట్లోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో పట్టు ఉండటం తో ఆమెకు ఇంచార్జ్ బాధ్యతలను అప్పగించింది పార్టీ. జహీరాబాద్ ఎంపీగా ఉన్న బీబీ పాటిల్ ఈ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. బీబీ పాటిల్కు బ్రేకులు వేసేందుకు మాజీమంత్రి హరీశ్ రావు చక్రం తిప్పుతున్నారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో సిట్టింగ్ ఎంపీగా ఉన్న రాములు బీజేపీలో చేరి తన కుమారుడు భరత్ను బరిలోకి దింపారు. ఆయనకు చెక్ పెట్టేలా అదే సామాజికవర్గానికి చెందిన బల మైన అభ్యర్థి ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ను బరిలోకి దించింది బీఆర్ఎస్.సికింద్రాబాద్లో ఎమ్మెల్యే దానం నాగేందర్ను కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా ఖరారు చేయడంతో.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ను బరిలోకి దించుతోంది. ఆదిలా




బాద్లో గోడెం నగేష్ను ఎదుర్కొనేలా సీనియర్ నేత అ త్రం సక్కుకు అవకాశం ఇచ్చారు. వరంగల్లో కడియం కావ్య ను అభ్యర్థిగా ఖరారు చేసిన తర్వాత పార్టీ మారడంతో ఈ అంశాన్ని పార్టీ సీరియస్గా తీసుకుంది.ఓరుగల్లు నుంచి మాదిగ సామాజికవర్గానికి చెందిన నేతకే అవకాశం ఇవ్వాలని పార్టీ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. బీజేపీ నుంచి పోటీ చేస్తున్న ఆరూరి రమేష్ కూడా బీఆర్ఎస్ నుంచి వెళ్లిన నేత కావడంతో ఇద్దరికీ చెక్ పెట్టేలా బలమైన నేతను బరిలోకి దించాలని భావిస్తోంది బీఆర్ఎస్ అధిష్టానం. జిల్లాకు చెందిన నేతలతో పార్టీ అభిప్రాయ సేకరణ జరుపుతోంది. త్వరలో వరంగల్ అభ్యర్థిని పార్టీ అధికారికంగా ప్రకటించనుంది.పార్టీ మారి ఇతర పార్టీల నుంచి పోటీ చేస్తున్న నేతలకు చెక్ పెట్టడంతో పాటు గౌరవప్రదమైన స్థానాలు దక్కించుకుంటేనే పార్టీ క్యాడర్లో జోష్ పెరుగుతుందని భావిస్తున్నారు నేతలు.

# అదిలాబాద్ నుంచి టీచర్ల మధ్యే పోటీ

**అదిలాబాద్ :** ఆదిలాబాద్ లోక్ సభ బరిలో ఈసారి ముగ్గురు ఆదివాసీ అభ్యర్థుల మధ్య ఆసక్తికర పోరు నెలకొంది. ఎస్టీ రిజర్వ్ పార్లమెంటు నియోజక వర్గంలో ప్రధాన పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ లు ఈసారి ఆదివాసులకే అభ్యర్థిత్వాలు ఖరారు చేయడం ఒక ఎత్తైతే పోటీ చేస్తున్న ముగ్గురు అభ్యర్థులు ఉపాధ్యాయ వృత్తి నుంచి రాజకీయాల వైపు రావడం ఆసక్తికర పరిణామం. 2019 లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి సోయం బాపురావు, ప్రత్యర్థి మాజీ ఎంపీ బీఆర్ఎస్ అభ్యర్థి గోడం నగేష్ పై 58 వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించగా కాంగ్రెస్ అభ్యర్థి నరేష్ జాదవ్ మూడోస్థానంలో నిలిచారు. మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఈసారి కొత్తగా కాంగ్రెస్ అధికారంలోకి రావడం సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందుగానే సభల్లో ఇచ్చిన మాట ప్రకారం ఆదివాసీకే సీటు ఖరారు చేయడంతో ముగ్గురు ఆదివాసీ గోండు తెగకు చెందిన అభ్యర్థుల మధ్య పోటీ రసవత్తరంగా మారింది.ఆదిలాబాద్ సిట్టింగ్ ఎంపీ స్థానాన్ని చేజారనివ్వకుండా బీజేపీ గట్టి ప్రయత్నాలు చేస్తుంది. బీఆర్ఎస్ నుంచి వలస వచ్చిన మాజీ ఎంపీ గోడం నగేష్ కు టికెట్టు ఖరారు చేయడంతో పాటు ఆదివాసీల ఓట్లపైనే పూర్తిగా గురిపెట్టిన పార్టీ అధిష్టానం వ్యూహాత్మకంగా ఒక్కో పోలింగ్ బూత్ కు 370 ఓట్లు తగ్గకుండాప్రణాళికలు రచిస్తుంది. పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో 2111 పోలింగ్ బూత్ లు ఉండగా బోథ్, ఆసిఫాబాద్, ఖానాపూర్ మూడు ఎస్టీ నియోజక వర్గాల్లో పట్టుసాధించేందుకు ఇప్పటి నుంచే పార్టీ నేతలు పావులు కదుపుతున్నారు. మిగతా పార్టీల కంటే గోడం నగేష్(ప్రచారంలో ముందు వరుసలో ఉన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా ఇదే నియోజక వర్గం నుంచి ముధోల్, నిర్మల్, ఆదిలాబాద్, సిర్పూర్ టి సెగ్మెంట్ల నుంచి బీజేపీ ఎమ్మెల్యేలు నలుగురు గెలుపొందడంతో విజయం ఖాయమనే ధీమావ్యక్తమవుతుంది. అయితే పార్టీ టికెట్టు దక్కక నైరాశ్యంలో ఉన్న ఎంపీ సోయం బాపురావుహైకమాండ్ నేతలతో టచ్ లోనే ఉన్నా పార్టీ ప్రచారానికి దూరంగా ఉంటున్నారు. గత పది రోజులుగా ఢిల్లీలోనే మకాం వేసిన సోయం బాపురావు ఆచితూచి వ్యవహరిస్తున్నట్లు తెలుస్తుంది. తనకు కేంద్రంలో నామినేటెడ్ పదవి ఇస్తానంటేనే గోడం నగేష్ తో కలిసి ప్రచారంలో పాల్గొంటానని తేల్చి చెప్పడం గమనార్హం. మాజీ ఎంపీ రమేశ్ రాథోడ్ కూడా పార్టీకి దూరంగానే ఉండటంతో లంబాడల



ఓట్లు ఈసారి ఎటువైపు దారిమళ్లుతాయో అనే అనుమానం కలుగుతోంది.ఉపాధ్యాయ వృత్తికి రాజీనామా చేసి నేరుగా కాంగ్రెస్ లో చేరిన ఆత్రం సుగుణపై అందరి దృష్టి కేంద్రీకృతమై ఉంది. గతంలో ప్రగతి శీల ఉద్యమాల్లో, ఆదివాసీ ఉద్యమ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించిన ఆత్రం సుగుణకు ఆదివాసుల ఓట్లు దండిగా పడతాయని పార్టీ అధిష్టానం అంచనా వేస్తుంది. ఈ నియోజకవర్గం నుంచి గెలిచిన ఒకే ఒక కాంగ్రెస్ అభ్యర్థి వెడ్మబొజ్జు, జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి సీతక్క పట్టుబట్టి ఆత్రం సుగుణ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయించారు. రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి రావ డం సీఎం రేవంత్ రెడ్డి... ఇంద్రవెల్లి సభ విజయవంతం కావడం పార్టీలో ఉత్తేజాన్ని నింపింది. పైగా రాజకీయ ఉద్దండులైన మాజీ ఎమ్మెల్యేలు కోనేరు కోనప్ప, విఠల్ రెడ్డితోపాటు డీసీసీబీ ఛైర్మన్ అడ్డి బోజారెడ్డి, జడ్పీ ఛైర్మన్ కోనేరు కృష్ణారావుతో సహా ద్వితీయ శ్రేణి క్యాడర్ బీఆర్ఎస్ కు గుడ్ బై చెప్పి కాంగ్రెస్ లో చేరడం ఆత్రం సుగుణకు కలిసొచ్చే అంశంగా భావిస్తున్నారు. తొలిసారిగా కాంగ్రెస్ మహిళా అభ్యర్థిని పోటీలో దించడంతో మహిళల ఓట్లు పడతాయని ఆ పార్టీ నేతలు నమ్ముతున్నారు.తొలిసారి లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున పోటీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు వ్యూహాత్మకంగా ఆదివాసులు ఓట్లపైనే భారం వేసుకుని ప్రచారం ముమ్మరం చేశారు. బీఆర్ఎస్ పార్టీకి లంబాడాల మెజార్టీ ఓట్లు పడుతాయన్న ధీమాతో లంబాడ తండాల్లో ప్రచారం ముమ్మరం చేస్తూ మద్దతు కూడగట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. 2008లో కాంగ్రెస్ లో చేరిన ఆత్రం సక్కు అంతకు ముందు ఉపాధ్యాయుడిగానే పనిచేశారు. 2009 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన సక్కు 2014లో ఓటమి చవిచూశారు. 2018లో కాంగ్రెస్ నుంచి గెలిచి తర్వాత బీఆర్ఎస్ లో చేరిన ఆత్రం సక్కు గిరిజనులు, గిరిజనేతరుల ఓట్లపై భారం వేసుకుని ప్రచారం ముమ్మరం చేస్తున్నారు. ముగ్గురు ఆదివాసీ అభ్యర్థుల మధ్య ఆసక్తికర పోరు నెలకొనగా, గెలుపు ఓటములను నిర్ణయించే గిరిజనేతరుల ఓట్లే ఇక్కడ కీలకంగా మారనున్నాయి.ఇదిలా ఉంటే ఆదిలాబాద్( నుంచి ప్రధాన పార్టీలు నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులు ఆదివాసీలు కావడంతో మరోవైపు గిరిజనేతర్ల ఓట్లు గెలుపోటములపై కీలక ప్రభావం చూపనున్నాయి. గతంలో ఆదివాసులకు లంబాడీలకు అనేక పోరాటాలు జరిగాయి. ఈ సందర్భంలో లంబాడ ఓట్లు ఆదివాసులకు ఏ విధంగా అనుకూలిస్తాయో వేచి చూడాలి

# కవితక్కకు కష్టాలేనా

**హైదరాబాద్ :** కల్వకుంట్ల కవిత ఇప్పట్లో తీహార్ జైలు నుంచి బయటపడే అవకాశాలు మాత్రం కనిపించడం లేదు. ఇది న్యాయనిపుణులు చెబుతున్న మాట. ఒకవైపు ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవితపై కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా సీబీఐ కూడా కేసు నమోదు చేయడంతో ఇక కవిత ఇప్పట్లో జైలు నుంచి బయటకు వచ్చే అవకాశాలు లేవన్నది మాత్రం న్యాయనిపుణుల అభిప్రాయంగా వినిపిస్తుంది. కవితను బలమైన సెక్షన్లతో ఫిక్స్ చేస్తున్నారన్న ఒపీనియన్ ను లీగల్ ఎక్స్పర్ట్స్ ద్వారా తెలుస్తుంది. కవితక్కకు ముమ్ముందు కష్టాలే తప్ప బెయిల్ వచ్చే అవకాశాలు చాలా తక్కువని చెబుతున్నారు. ఇప్పటికే నెల రోజుల నుంచి... బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను మార్చి 15వ తేదీన హైదరాబాద్ లోని ఆమె నివాసంలో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్ట్ చేశారు. ఆమెను పది రోజుల పాటు కస్టడీలోకి తీసుకుని విచారించిన అనంతరం ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో ప్రవేశపెట్టగా ఆమెకు జ్యుడిషియల్ రిమాండ్ ను విధించారు. 14 రోజుల పాటు జ్యుడిషియల్ రిమాండ్ ముగియడంతో తిరిగి కోర్టుకు తీసుకురాగా మరొకసారి ఆమెకు ఈ కేసులో కోర్టు జ్యుడిషియల్ రిమాండ్ కు విధించింది. ఈ నెల 23వ తేదీ వరకూ కవిత తీహార్ జైలులోనే జ్యుడిషియల్ రిమాండ్




లో ఉండనున్నారు. ఇదిలా ఉండగానే కవిత విషయంలో సీబీఐ ఎంటరైంది. సీబీఐ కూడా ఇదే కేసులో కవితపై కేసు నమోదు చేసింది. ఈడీ కేసులో బెయిల్ వచ్చినా.. మళ్లీ సీబీఐ కేసును కవితను ఎదుర్కొనాల్సి ఉంటుంది. అందుకే కవిత తరుపున న్యాయవాదులు న్యాయస్థానంలో పోరాడుతున్నారు. ఆమెతరుపున లాయర్ మోహిత్ రావు కవితను సీ?బీఐ అరెస్ట్ చేయడంపై ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టును ఆశ్రయించారు. జైల్లో ఉన్న కవితను ఎలా అరెస్ట్ చేస్తారంటూ ఆయన పిటీషన్ లో ప్రశ్నించారు. ఎలాంటి నోటీసులు లేకుండా కవితను అరెస్ట్ చేశారని ఆయన వాదించారు. దీంతో ఈ కేసులో తాను ఎలాంటి రిలీఫ్ ఇవ్వలేనని, ఈ కేసు గురించి తనకు తెలియదని న్యాయమూర్తి మనోజ్ తెలిపారు. రేపు ఉదయం రెగ్యులర్ కోర్టులో పిటీషన్ వేయాలని కోరారు. దీంతో రేపటి విచారణలో ఏం జరగనుందన్నది ఆసక్తికరంగా మారింది. న్యాయవాదుల అభిప్రాయం మేరకు కవితకు సీబీఐ కేసులో కూడా ఊరట లభించే

## సమంత గ్లామర్ ట్రీట్..




సమంత పేరు చెప్పగానే పలు హిట్ సినిమాలు గుర్తొస్తాయి. కానీ అదంతా ఒకప్పుడు కొత్త నీరు వస్తే పాత నీరు గురించి మర్చిపోయినట్లు శ్రీలీల, కృతిశెట్టి లాంటి బ్యూటీస్ రావడం, సినిమాలు చేయడం తగ్గించేయడంతో సమంత..జనాలకు కాస్త దూరమైంది. ఇప్పుడేమో మళ్లీ బాగా దగ్గరయ్యే ప్రయత్నాలు చేస్తోంది.'ఏ మాయ చేశావె' సినిమాతో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చిన సమంత.. ఆ తర్వాత ఎన్టీఆర్, అల్లు అర్జున్, పవన్, మహేశ్ లాంటి స్టార్ హీరోలతో కలిసి నటించింది. సూపర్ హిట్స్ కొట్టింది. హీరో నాగచైతన్యని పెళ్లి చేసుకున్నప్పటికీ 'మజిలీ', 'ఓ బేబీ' లాంటి చిత్రాలతో అలరించింది.ఇక చైతూకి విడాకులు ఇచ్చేసిన తర్వాత పలు హీరోయిన్ ఓరియెంటెడ్ మూవీస్ చేసిన సామ్.. హిట్స్ కొట్టలేకపోయింది. దీనికి తోడు మయోసైటిస్ లాంటి అరుదైన వ్యాధి వల్ల కొన్నాళ్లు నటనకు బ్రేక్ ఇచ్చింది. ప్రస్తుతం ఈమె నటించిన 'సిటాడెల్' వెబ్ సిరీస్ ఇండియన్ వెర్షన్ త్వరలో ఓటీటీలోకి రానుంది. ఈ సిరీస్ తప్పితే సామ్ చేతిలో మరో ప్రాజెక్ట్ లేదు. గతేడాది 'ఖుషి' మూవీతో వచ్చింది. కానీ పెద్దగా ఉపయోగం లేకుండా పోయింది. దీంతో సమంత ఇప్పుడు మళ్లీ గ్లామర్ ట్రీట్ ఇస్తూ పలు ఫొటోలు రిలీజ్ చేస్తోంది. కానీ దర్శకనిర్మాతలైతే ఈమెని పెద్దగా పట్టించుకుంటున్నట్లు అనిపించట్లేదు.

## ముంబైలో మకాం వేసిన జూనియర్ ఎన్టీఆర్




జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు ఎప్పుడెప్పుడు అని ఎదురుచూస్తున్న సినిమా దేవర. ఇక నందమూరి అభిమానులు ఈ సినిమాపై భారీ అంచనాలను పెట్టుకున్నారు. అయితే తాజాగా జూనియర్ ఎన్టీఆర్ డీజే స్క్వేర్ సినిమా సక్సెస్ అవడంతో సక్సెస్ మీట్ లో కనిపించారు. ఇందులో భాగంగానే దేవర సినిమా గురించి అప్డేట్ కూడా ఇచ్చాడు. దేవర సినిమాకి ఎంత డిమాండ్ ఉందో ఆయనే స్వయంగా తెలియజేశారు. కాగా దేవర సినిమా దసరా కానుకగా అక్టోబర్ 14 విడుదల కావడానికి సిద్ధంగా ఉంది. ఏప్రిల్ 5న విడుదల కావాల్సిన ఈ సినిమా కొన్ని అనివార్య కారణాలవల్ల ఆలస్యం అవుతూ పోస్ట్ పోన్ అవుతుంది. కానీ ఈసారైనా కచ్చితంగా అనుకున్న తేదీకి విడుదల చేయాలి అని ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. కొరటాల శివ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాకి సంబంధించిన షూటింగ్ దాదాపుగా పూర్తి కావస్తోంది. అయితే ఈ సినిమా షూటింగ్ ఇంకా పూర్తిగాక ముందే జూనియర్ఎన్టీఆర్ తన నెక్స్ట్ సినిమా షూటింగ్ లైన్ లో పెట్టాడు. ఇకపోతే జూనియర్ఎన్టీఆర్బాలీవుడ్ కి కూడా ఎంట్రీ ఇస్తున్న సంగతి చాలా మందికి తెలిసే ఉంటుంది. జూనియర్ఎన్టీఆర్ తన మొదటి సినిమా గా బాలీవుడ్ లో వార్ 2 సినిమా చేస్తున్నాడు. ఇక ఈ సినిమాలో హీరోగా హృతిక్ రోషన్ నటిస్తున్నాడు. మరి జూనియర్ఎన్టీఆర్ కూడా ఇందులో సెకండ్ హీరోగా నటిస్తాడా లేదా కీలక పాత్రలో ఏమైనా కనిపిస్తాడా అన్నది తెలియాల్సి ఉంది.



## బ్యాట్‌తో కార్తికేయ పరుగులు..

### భజే వాయు వేగం ఫస్ట్ లుక్

ఎఆర్ఎక్స్ 100 ఫేం కార్తికేయ రంజాన్ పర్వదినం సందర్భంగా ఈద్ ముబారక్ చెబుతూ.. కార్తికేయ 8 అప్‌డేట్ అందించాడని తెలిసిందే. డెబ్యూ డైరెక్టర్ ప్రశాంత్ రెడ్డి దర్శకత్వం వహించనున్న ఈ మూవీ కార్తికేయ ఎనిమిదవ సినిమాగా రానుంది. సంఘటనల సుడిగుండంతో జీవితం తలకిందులుగా మారినప్పుడు ఏమి జరుగుతుందో తెలుసుకోవడానికి వేచి ఉండండి.. అంటూ క్యాప్షన్ ఇచ్చి క్యూరియాసిటీ పెంచుతున్నారు మేకర్స్. మేకర్స్ ముందుగా ప్రకటించిన ప్రకారం టాలీవుడ్ స్టార్ హీరో సూపర్ స్టార్ మహేశ్ బాబు టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను లాంచ్ చేశారు. ఈ చిత్రానికి భజే వాయు వేగం టైటిల్‌ను ఫైనల్ చేశారు. అతడు పార్క్ నుండి తన అదృష్టాన్ని ఛేజ్ చేస్తూ వస్తున్నాడు. మిమ్మల్ని మీ సీట్ల అంచున ఉంచే రేసీ థ్రిల్లర్‌గా సినిమా ఉండబోతుందంటూ ట్వీట్ చేశారు మేకర్స్. కార్తికేయ బ్యాట్ పెట్టుకొని పరుగులు పెడుతున్న స్టిల్ బ్యాక్ డ్రాప్‌లో కారు, డబ్బును చూడొచ్చు. మొత్తానికి ఏదో ఒక ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్‌తో ఈ మూవీ ఉండబోతుందని అర్థమవుతోంది. మరిన్ని వివరాలపై రానున్న రోజుల్లో స్పష్టత ఇవ్వనున్నాడు కార్తికేయ. యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్ బ్యానర్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో కార్తికేయ యూనిక్ రోల్‌లో కనిపించబోతున్నాడని ఇన్‌సైడ్ టాక్. సాలిడ్ కంటెంట్‌తో వస్తోన్న ఫుల్ ఎంటర్‌టైనర్ మూవీలో మలయాళ భామ ఐశ్వర్యమీనన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. హ్యాపీ డేస్ ఫేమ్ రాహుల్ టైసన్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ మూవీకి రాధన్ సంగీతం అందిస్తుండగా.. కపిల్ కుమార్ బీజీఎం సమకూరుస్తున్నాడు. ఈ మూవీకి ఆర్‌డీ రాజశేఖర్ సినిమాటోగ్రఫర్ కాగా.. పీ అజయ్ కుమార్ రాజు కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.

## ఇదంతా సులభమేమీ కాదు.. రెండున్నరేళ్లు పట్టింది



టాలీవుడ్‌లో నువ్వు -నేను సినిమాతోనే బిగ్గెస్ట్ హిట్ అందుకున్న హీరోయిన్ అనిత. ఈ చిత్రంలో ఉదయ్ కిరణ్ హీరోగా నటించారు. ఆ తర్వాత తరుణ్ హీరోగా నటించిన నిన్నే ఇష్టపడ్డాను సినిమాలో సెకండ్ హీరోయిన్‌గా కనిపించింది. తొట్టిగ్యాంగ్, నేను పెళ్లికి రెడీ, ముసలోడికి దసరా పండుగ లాంటి సినిమాల్లో నటించింది. 2003లో కుచ్ తో హై సినిమా ద్వారా బాలీవుడ్‌లోనూ ప్రవేశించింది. తెలుగుతో పాటు తమిళం, మలయాళం భాషల్లో నటించిన అనిత.. పెళ్లి తర్వాత వెండితెరకు దూరమైంది. ప్రస్తుతం రీ ఎంట్రీకి అనితా సిద్ధమవుతోంది. టాలీవుడ్ సినీ ప్రియులను త్వరలోనే అలరించనుంది. అయితే ఇటీవల తన వెయిట్ లాస్ గురించి ఆసక్తికర పోస్ట్ చేసింది. గతంలో బాబు పుట్టినప్పుడు 76 కిలోలు ఉన్న అనితా ప్రస్తుతం 58 కిలోలకు తగ్గింది. ఈ విషయాన్ని షేర్ చేస్తూ.. 'ఇలా మారడానికి నాకు రెండున్నరేళ్లు పట్టింది. మరో ఐదు కిలోలు తగ్గాలనుకుంటున్నా అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఇప్పుడు నా లక్ష్యం చాలా దూరంగా అనిపించడం లేదు. అంతా మనకు అనుకూలంగానే ఉందంటూ రాసుకొచ్చింది. కానీ ఇదంతా సులభం కాదని అనితా చెబుతోంది. అనితా మాట్లాడుతూ.. 'ఇది కచ్చితంగా కష్టమే. కానీ నేను మాత్రం తొందరపడలేదు. వెయిట్ లాస్ కోసం ఇంత సమయం తీసుకున్నందుకు సంతోషిస్తున్నా. నేను నా లక్ష్యానికి కొన్ని అడుగుల దూరంలో మాత్రమే ఉన్నా. నటులపై తీవ్రమైన ఒత్తిడి ఉంటుంది. గతంలో నేను నా ప్రెగ్నెన్సీని ఆస్వాదించా. మనం అన్నింటికీ మానసికంగా సిద్ధంగా ఉండాలి. ఒకసారి బిడ్డ పుట్టాక శరీరం, హార్మోన్ల మార్పులు, మానసిక స్థితిలో చాలా మార్పులు వస్తాయని' వివరించింది. సోషల్ మీడియాలో మీరు చాలా బరువు పెరిగారంటూ మేసేజులు పంపేవారని తెలిపింది. కానీ వాటిని పెద్దగా పట్టించుకోలేదని వెల్లడించింది. కాగా. 2014లో వ్యాపారవేత్త రోహిత్ పెళ్లాడిన సంగతి తెలిసిందే. వీరిద్దరికీ ఓ బాబు కూడా ఉన్నారు. ప్రస్తుతం ఫ్యామిలీతో ఎంజాయ్ చేస్తోంది.



## రవితేజ హీరోయిన్‌కు అప్పుడే మరో ఛాన్స్!

భాగ్య శ్రీ బోర్సే తెలుగు సినీ పరిశ్రమలో ఇప్పుడీ పేరు తెగ మార్మోగిపోతుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ భామ ప్రస్తుతం రవితేజ నటిస్తోన్న మిస్టర్ బచ్చన్‌లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది. షూటింగ్ దశలో ఉన్న ఈ చిత్రాన్ని హరీష్ శంకర్ డైరెక్ట్ చేస్తున్నాడు. కాగా భాగ్యశ్రీ బోర్సే తొలి సినిమా సెట్స్‌పై ఉండగానే గౌతమ్ తిన్ననూరి డైరెక్షన్‌లో విజయ్ దేవరకొండ హీరోగా తెరకెక్కుతున్న %ఎణ%12లో హీరోయిన్‌గా ఫైనల్ అయిందని అప్‌డేట్ కూడా వచ్చింది. తాజాగా మరో ఆసక్తికర వార్త లైమ్ లైట్‌లోకి వచ్చింది. భాగ్యశ్రీ బోర్సే న్యాచురల్ స్టార్ నాని కొత్త సినిమాలో కనిపించబోతుందట. సుజిత్ డైరెక్ట్ చేయబోతున్న సినిమాలో ఫీ మేల్ లీడ్ రోల్ కోసం భాగ్యశ్రీ బోర్సేతో సంప్రదింపులు కొనసాగుతున్నాయన్న వార్త టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. మరి ఈ బ్యూటీ నానితో కలిసి నటించే ఛాన్స్ కొట్టేస్తుందా..? లేదా..? అనేది చూడాలి. ఒకవేళ ఈ మూవీ ఒకే అయితే భాగ్యశ్రీ కెరీర్‌కు మాత్రం బాగా కలిసి రావడం ఖాయమని అంటున్నారు మూవీ లవర్స్.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com